## విలేఖరులు కావలెను

ప్రత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:358 | ఆదివారం సెప్టెంబర్ 06, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


ఝీరాం వ్యాలీలో మావోయిస్టుల

## దాడి కేసు..

**10మందిని దోషులుగా తేల్చిన కోర్టు**



- 2013లో ఛత్తీస్‌గఢ్ బస్తర్‌లో ఘటన
- కాంగ్రెస్ పరివర్తన్ ర్యాలీపై మావోయిస్టుల మెరుపుదాడి
- 29 మంది మృతి.. 30 మందికి గాయాలు
- కాంగ్రెస్ రాష్ట్ర అగ్ర నాయకత్వానికి తీవ్ర నష్టం

మిగతాది 2లో



## జమ్మూకశ్మీర్‌లో లష్కరే కమాండర్ హతం

- లష్కరే కమాండర్ యాసిర్ హతం
- యూస్‌మార్గ్‌లో భద్రతాబలగాల కాల్పులు
- నిఘా పెట్టి ఉగ్రవాదిని గుర్తింపు
- ఎదురు కాల్పుల్లో యాసిర్ మృతి
- పహల్గాం ఉగ్రవాదులతో సంబంధాలు
- పూంఛ్ దాడిలో ప్రమేయం
- సోనామార్గ్ దాడిలోనూ పాత్ర
- బోటా పత్రి దాడిలో ప్రమేయం
- వారం రోజులుగా భద్రతాబలగాల మాటు
- మిగతా ఉగ్రవాదుల కోసం గాలింపు కొనసాగింపు

మిగతాది 2లో

# మోదీ తెలివైన వారు..

## ఆయన చెప్పినట్లు చేయాలి: బెల్జియం ప్రధాని

- మోదీ చాలా తెలివైన నేత
- ప్రపంచంలో స్ఫూర్తిదాయక నాయకుడు
- ఆయన మాటలు ఆచరించాలనిపిస్తాయి
- భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది
- ప్రపంచంలో భారత్ పాత్ర కీలకం
- భారత్ విశ్వసనీయ భాగస్వామి
- భారత్‌తో బంధాలు బలోపేతం చేస్తాం
- ట్రంప్ సుంకాలపై పరోక్ష విమర్శ
- స్వేచ్ఛా మార్కెట్లతోనే అభివృద్ధి



మిగతాది 2లో

## కల్వకుంట్ల కుటుంబమా.. కాస్కోండి..:

# సీఎం రేవంత్ సవాల్



- బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్ తీవ్ర విమర్శలు
- తెలంగాణను దోచుకున్నారని ఆరోపణ
- రైతులకు రూ.36 వేల కోట్లు ఇచ్చాం
- ఏడాదిలో 70 వేల ఉద్యోగాల భర్తీ
- 1.06 కోట్ల రేషన్ కార్డుల పంపిణీ
- 3.48 కోట్ల మందికి సన్నబియ్యం
- కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సవాల్
- లేదంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్
- గజ్వేల్‌లో తేల్చుకుందామని వ్యాఖ్య
- సిరిసిల్ల, సిద్దిపేటలో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా

నకిరేకల్: బీఆర్ఎస్ అన్ని రకాలుగా రాష్ట్రాన్ని ముంచి గద్దె దిగిపోయిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి (=వఝుత్‌ష్ట్ర =వసంఎ) విమర్శించారు. ప్రజా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న వారి చరిత్రను ప్రజలు గమనించాలని కోరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. 100 పడకల ఆస్పత్రిని సీఎం ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బందిపోట్లలా తెలంగాణను దోచుకున్నారు**

"బీఆర్ఎస్ నేతలు తెలంగాణను బందిపోటుల్లా దోచుకున్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులు అనేక రకాలుగా మోసపోయారు. చివరి విడత రైతు భరోసా నిధులు వేయకుండానే గద్దె దిగిపోయారు. బీఆర్ఎస్ ఎగవేసిన రూ.36వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.

2లో

సాంకేతికత ఎంత పెరిగినా టీచర్‌కు

## ప్రత్యామ్నాయం లేదు




2లో

విజయవాడ: సాంకేతికత ఎంత పెరిగినా టీచర్‌కు ప్రత్యామ్నాయం లేదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సమాజంలో గొప్ప వ్యక్తులంతా ఉపాధ్యాయుల చేతుల్లో ఎదిగిన వాళ్లేనని చెప్పారు. విజయవాడలోని 'ఎ' కన్వెన్షన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవంలో సీఎం పాల్గొన్నారు. తొలుత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం మాట్లాడారు.






# పీసీబీ కొరడా..

## ఆంధ్రా పేపర్ మిల్లుకు భారీ జరిమానా




అమరావతి: రాజమహేంద్రవరంలోని ఆంధ్రా పేపర్ మిల్లుకు ఏపీ ప్రభుత్వం భారీ జరిమానా విధించింది. రూ.21.01 కోట్ల జరిమానా విధిస్తూ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ఆదేశాలు జారీ చేసింది. లోపాలు సరిదిద్దడంలో విఫలం కావడం, నిబంధనల్ని పదేపదే ఉల్లంఘించడంతో పీసీబీ కొరడా ఝుళిపించింది. గోదావరి నది పరిసరాల్లో వ్యర్థాలు విడుదల చేస్తున్నందుకు ఈ భారీ జరిమానా వేసింది. నిబంధనలు ఉల్లంఘించినందుకు ఆంధ్రా పేపర్ మిల్లుపై కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం పవన్ ఇటీవల హెచ్చరించారు.

2029లోగా ఏపీలో మరో

## మూడు డీఎస్సీలు



మిగతాది 2లో

# సంపాదకీయం

## సార్ధక నామధేయుడు పూల సుబ్బయ్య

పేరుకు తగ్గట్టుగానే సార్థక నామధేయుడు కీ.శే. పూల సుబ్బయ్య. ఇంటి పేరులో పరిమళాన్ని, తన పేరులోని మంచితనాన్ని నింపుకున్న నాయకుడు. ఎవరీ పూల సుబ్బయ్య? ఆయనకు, వెలిగొండ ప్రాజెక్టుకు ఉన్న సంబంధం ఏమిటి? ఆ ప్రాజెక్టుకు ఆయన పేరు ఎందుకు పెట్టారు?.. అనే విషయాలు చాలా మందికి తెలియవు. 1929 జూన్ 29న ఉమ్మడి ప్రకాశం జిల్లా కంభంలో ఓ సాధారణ కుటుంబంలో సుబ్బయ్య జన్మించారు. 1946--1949లో గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. న్యాయవాదిగా కొంతకాలం పనిచేశారు.

అప్పట్లో నల్లమల అటవీ ప్రాంతానికి చెందిన కంభం, మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి ప్రాంతాల్లో వామపక్ష పార్టీలు బలంగా పనిచేసేవి. గిరిజనుల సమస్యలపై గొలుసుకట్టు ఉద్యమాలు జరిగేవి. 1949లో విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో సుబ్బయ్య చురుకైన పాత్ర పోషించారు. పార్టీకి చెందిన పలు హోదాల్లో పనిచేశారు. 1962, 1967 శాసనసభ ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థిగా యర్రగొండపాలెం (అప్పట్లో కర్నూలు జిల్లా) నుంచి గెలుపొందారు. 1978లోనూ మార్కాపురం నుంచి మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

ప్రకాశం జిల్లా పూర్తిగా వెనుకబడిన ప్రాంతం. సాగు, తాగునీరు లేక గ్రామాలన్నీ కరవు కోరల్లో చిక్కుకునేవి. వెయ్యి అడుగుల లోతులో కూడా నీరు పడేది కాదంటే పరిస్థితి ఎంత భయానకంగా ఉండేదో మనం అర్థం చేసుకోవచ్చు. దీనికి తోడు భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ అధికంగా ఉండేది. ఈ అంశాలన్నింటినీ అధ్యయనం చేసిన సుబ్బయ్య.. ప్రకాశంను కరవు రహిత జిల్లాగా మార్చాలంటే కృష్ణా జలాలను ఆ ప్రాంతానికి తీసుకురావడం ఒక్కటే ఏకైక మార్గంగా భావించారు. ఇదొక సాహసోపేతమైన ప్రాజెక్టు. నల్లమల టైగర్ ఫారెస్ట్‌లోని కొండలను తొలిచి సొరంగాలు ఏర్పాటు చేస్తేనే సాధ్యం.

ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రజల మద్దతుతో సుబ్బయ్య ఉద్యమించారు. దీంతో ఈ వెలిగొండ ప్రాజెక్టు ప్రతిపాదనలకు మొదట స్వర్గీయ ఎన్టీఆర్ ఆమోదం తెలిపారు. ఆయన నిర్ణయానికి కొనసాగింపుగా 1996 మార్చి 5న నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వైఎస్ రాజశేఖరరెడ్డి జలయజ్ఞంలో భాగంగా వెలిగొండ పనులకు ప్రాధాన్యం ఇచ్చారు. అదే సమయంలో కమ్యూనిస్టు పార్టీల ప్రజాప్రతినిధులంతా వైఎస్‌ను కలిశారు. వెలిగొండ ప్రాజెక్టు కోసం ఎంతగానో ఉద్యమించి, ఆ క్రమంలోనే అసువులు బాసిన పూల సుబ్బయ్య పేరును ఆ ప్రాజెక్టుకు పెట్టాలని వైఎస్‌ను కోరగా, అందుకు ఆయన అంగీకరించారు.

2014--2019 వరకు చంద్రబాబు పోలవరం పనులతో పాటు వెలిగొండ పనులనూ పరుగులు పెట్టించారు. పలుమార్లు ప్రాజెక్టు పనులను సందర్శించారు. 2019--2024 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రాజెక్టు పనులను పూర్తి స్థాయిలో పూర్తిచేయలేకపోయారు. 'వెలిగొండ ప్రాజెక్టు పూర్తిచేసి, 2024 ఎన్నికల్లో ఓట్లు అడుగుతాను' అన్న మాట తప్పి, నీళ్లు రాకుండానే, ఎకరం నేల కూడా తడవకుండానే ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని 'రక్తి' కట్టించారు. 2024లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు పూర్తి స్థాయిలో రెండు సొరంగ మార్గాలను పూర్తి చేసి, అన్ని అవరోధాలనూ అధిగమించి, 2026 ఆగస్టు 31వ తేదీన ఆ మహాస్వప్నాన్ని సాకారం చేశారు. కృష్ణా నీళ్లతో ఆ ప్రాంతాన్ని తడిపి, ఆ ప్రాజెక్టును తెలుగు ప్రజలకు అంకితం ఇచ్చారు.

ఇక్కడ చిన్న లెక్క చెప్పాలి. వైఎస్సార్, వైఎస్ జగన్ హయాంలో ప్రాజెక్టు పనుల కోసం రూ.2,175 కోట్లు ఖర్చు పెట్టారు. ఆయా సందర్భాలలో పనిచేసిన ముఖ్యమంత్రులు రూ.2,417 కోట్లు ఖర్చు పెట్టారు. చంద్రబాబు హయాంలో రూ.3,256 కోట్లు ఖర్చు పెట్టారు. మరో రూ.1906 కోట్ల ఖర్చుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అంటే మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.10,200 కోట్లు కాగా, చంద్రబాబు హయాంలో రూ.5,662 కోట్ల ఖర్చు జరిగిందని అధికారుల అంచనా. ఏ ప్రాజెక్టు నిర్మాణమైనా ఏడాదికో, ఐదేళ్లకో పూర్తి కాదు. ఏ అభివృద్ధి పనులనైనా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు వివక్షకు తావులేకుండా కొనసాగించాలి.

వెలిగొండ ప్రాజెక్టు పూర్తి నీటినిల్వ సామర్థ్యం 53.85 టీఎంసీలు. 4.47లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందించడం ప్రాజెక్టు లక్ష్యం. కాగా తొలి విడతలో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందనుంది. ప్రజాప్రతినిధి అన్న పదాన్ని సార్థకం చేసుకొని, తాను పుట్టి పెరిగిన ప్రాంతానికి కృష్ణా జలాలను తీసుకుని వచ్చేందుకు సుబ్బయ్య చేసిన కృషి మహోన్నతమైనది.

## ప్రజలను ఇబ్బందిపెట్టేలా ఏపీ పేపర్‌మిల్లు వ్యవహరిస్తోంది: కందుల దుర్గేష్



రాజమహేంద్రవరం: కూటమి ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుంటే.. రాజమహేంద్రవరంలోని ఏపీ పేపర్ మిల్లు మాత్రం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను ఇబ్బంది పెట్టేలా వ్యవహరిస్తోందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజమహేంద్రవరంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దశాబ్దాలుగా ఈ ప్రాంతాన్ని దుర్గంధభరితం చేస్తూ.. పట్టణాలు, గ్రామాలకు స్వచ్ఛ జలాలు ఇవ్వకుండా చేస్తున్న విధానాన్ని పేపర్ మిల్లు సరిచేసుకోకపోతే ప్రజా ఉద్యమం తప్పదన్నారు. అందుకు తామే నాయకత్వం వహించినా ఆశ్చర్యం అవసరంలేదన్నారు.

మే నెలలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేపర్ మిల్లు వ్యర్థ జలాలు కలిసే ప్రాంతాన్ని కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో కలిసి పరిశీలించి ఏ స్థాయిలో జల కాలుష్యం జరుగుతుందో బహిర్గతం చేశారన్నారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడే పేపర్‌మిల్లు తరహా పరిశ్రమల తీరును ఎండగడతామన్నారు. పన్నులు చెల్లించకుండా న్యాయవివాదాలతో కాలయాపన చేస్తున్నారని, కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టడంలో దారుణంగా విఫలమయ్యారని మండిపడ్డారు. అలానే కడియంలోని పేపర్‌మిల్లు 70 మంది కార్మికులను రోడ్డున పడేసిందని దుయ్యబట్టారు. ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు స్వచ్ఛగోదావరి సాధనకు తామంతా పోరాడుతామని స్పష్టం చేశారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు

తిరుమల: శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకుని, వాహన సేవలను తిలకించేలా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణ తెలిపారు. తిరుమల నాలుగు మాడ వీధులతోపాటు ఇతర ప్రాంతాల్లో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై శనివారం తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీఎస్‌వో మాట్లాడుతూ, గత బ్రహ్మోత్సవాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి తితిదే విజిలెన్స్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పకడ్బందీ భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాహన సేవలను తిలకించేలా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

### ధ్వజారోహణానికి ప్రత్యేక బందోబస్తు

శ్రీవారి బ్రహ్మోత్సవాల ధ్వజారోహణం రోజున సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో పటిష్ఠమైన బందోబస్తు, బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్లు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు.

## కల్వకుంట్ల కుటుంబమా.. కాస్కోండి..:

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 1.06 కోట్ల రేషన్‌కార్డులు ఇచ్చాం. 3.48 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. బీఆర్ఎస్ కార్యకర్తలకూ వాటిని అందిస్తున్నాం. వారి ఇళ్లలో ఉచిత కరెంట్ వస్తోందంటే మా ప్రభుత్వం కృషి కాదా?మేం ఇచ్చిన రైతుభరోసా నిధులను ఎవరైనా బీఆర్ఎస్ కార్యకర్తలు తీసుకోలేదా?పేదలకు సహాయం చేసినందుకు ఇందిరమ్మ పాలన పోవాలా?"

### కేసీఆర్ సభకు రావాలి.. లేదంటే రాజీనామా చేయాలి

"సంపాదన పోయిందని బావ, బామ్మర్ది ఏడుస్తున్నారు. నాకు చదువు లేదని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. చదువు లేకపోయినా సంస్కారం ఉంది. అందుకే మీరు రోడ్లపై తిరుగుతున్నారు. నాకు సంస్కారం ఉంది కాబట్టే కొండా సురేఖ, సీతక్కతో రాఖీ కట్టించుకున్నా. ఎక్కడ ఆస్తి ఇవ్వాల్సి వస్తుందోనని చెల్లిని బయటకు గెంటేశారు. నాలుగు ఇంగ్లీష్ ముక్కలు వస్తే సరిపోదు.. ఆడబిడ్డను చూసుకోవాలి. మీ సంస్కారం ఏంటో.. నా సంస్కారం ఏంటో అసెంబ్లీకి రండి.. చూసుకుందాం. రాసిపెట్టుకోండి.. మీకు భవిష్యత్ లేదు. మీ బతుకులు చీకటిమయమే. రేవంత్ ఉన్నంతకాలం.. బీఆర్ఎస్ అనే మొక్కను ఎదగనివ్వం. తెలంగాణ తులసి వనంలో గంజాయి మొక్కను పీకుతాం. కాస్కోండి కల్వకుంట్ల కుటుంబమా. వచ్చేసారి సిరిసిల్ల, సిద్దిపేటలోనూ కాంగ్రెస్ గెలుస్తుంది. ఈసెలాఖరుకు సిరిసిల్ల వెళ్తా. వచ్చేనెల సిద్దిపేటపై దండయాత్ర చేస్తా. బావ బావమరుదులు ఎవరిని తెచ్చుకుంటారో తెచ్చుకోండి. వచ్చే ఎన్నికల నాటికి సీట్లు పెరిగితే 117, ప్రస్తుతం ఉన్నవే కొనసాగితే 90 స్థానాలతో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది. కేసీఆర్ అసెంబ్లీకి రావాలి. లేదంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసే గజ్వేల్‌లోనే తేల్చుకుందాం" అని రేవంత్ సవాల్ విసిరారు.

## భూములు దోచుకోవడానికే 22ఏ తీసుకొచ్చారు:

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం భూములు అమ్మడమేనని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ మాదిరిగానే ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి సైతం భూములను అమ్మే ప్రయత్నం చేస్తున్నట్లు దుయ్యబట్టారు. నిషేధిత భూసమస్యలపై ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద భాజపా ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. "కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చి దోచుకుంటోంది. భూములు దోచుకోవడానికే 22ఏ తీసుకొచ్చారు. 22ఏ కింద తమ భూములు ఉన్నాయని చాలామందికి తెలియదు. ధరణి పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలా దోచుకుందో అందరికీ తెలుసు. రాష్ట్రాన్ని స్థిరాస్తి వ్యాపారంగా మార్చారు. అన్ని రకాల అనుమతులు ఉన్న భూములను 22ఏ జాబితాలో పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం భూములు అమ్మడమే. భూములు అమ్మకపోతే ప్రభుత్వం నడవలేని పరిస్థితి ఉంది.

### రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ క్షీణించిపోయింది: రామచందర్ రావు

పక్క భూములపై తప్ప అన్ని భూములపై సీఎం రేవంత్ కన్నేశారు. రాష్ట్రాన్ని ఆర్ఆర్ రియల్ ఎస్టేట్ సంస్థగా మార్చారు. ఉద్యోగులకు జీతాలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేని పరిస్థితికి తెచ్చారు. 60 లక్షల ఎకరాలకు పైగా భూమిని 22ఏలో పెట్టారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజాస్వామ్యం ఉందా?కాంగ్రెస్ నాయకులను, అధికారులను హెచ్చరిస్తున్నా.. మీరు దోచుకున్న ప్రతి రూపాయి వసూలు చేసి ప్రజలకు పంచుతాం. బీఆర్ఎస్ మాదిరిగా కాంగ్రెస్ కూడా 30 శాతం కమీషన్ అడుగుతోంది. కమీషన్ల కోసమే ప్రజల భూములను నిషేధిత జాబితాలో పెట్టారు. రానున్న రోజుల్లో 22ఏపై ఇంటింటికీ వెళ్తాం.. రేవంత్ ప్రభుత్వంపై పోరాటం చేయాలి. 22ఏలో పెట్టిన పేదల భూములను తొలగించాలి" అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## 2029లోగా ఏపీలో మరో మూడు డీఎస్సీలు

మొదటిపేజీ తరువాయి

విజయవాడ: డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలియనివారు తమపై విమర్శలు చేస్తున్నారని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయవాడ ఏ కన్వెన్షన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవంలో లోకేశ్ మాట్లాడారు. "కాయలున్న చెట్టుకే రాళ్లదెబ్బలు తగులుతాయి. 14 డీఎస్సీలు వేసిన వ్యక్తి సీఎం చంద్రబాబు. మా ప్రభుత్వాల హయాంలో 2 లక్షల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశాం. మా ప్రభుత్వంలో ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం. 2029లోగా మరో మూడు డీఎస్సీలు వస్తాయి.

పిల్లలను గొప్పవాళ్లుగా తయారు చేసే అద్భుతమైన అవకాశం టీచర్లకే ఉంది. రాష్ట్ర విద్యా వ్యవస్థలో సంస్కరణలు తెచ్చేందుకు కట్టుబడి ఉన్నాం. టీచర్లను విదేశాలకు పంపిస్తున్నాం. అక్కడ స్టడీ చేసి రావాలని కోరుతున్నాం. ప్రాక్టికల్ విద్య అందిస్తేనే పిల్లలు అద్భుతాలు చేస్తారు. విద్యాశాఖలో ఏపీ మోడల్ మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండాలి. గత ప్రభుత్వం 117 జీవో తెచ్చి పిల్లలను పాఠశాలలకు దూరం చేసింది. నేటి కాలానికి అనుగుణంగా పాఠశాల సిలబస్ మారుస్తున్నాం" అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## సాంకేతికత ఎంత పెరిగినా టీచర్‌కు ప్రత్యామ్నాయం లేదు


మొదటిపేజీ తరువాయి

పిల్లల్లో కుటుంబ విలువలు, నైతిక ప్రవర్తన పెంపుపై టీచర్లు దృష్టి పెట్టాలి.

### టీచర్లు గౌరవంగా జీవించాలి

అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు పెంచుతున్నాం. బడి పరిసరాలు పచ్చగా ఉండాలి.. అప్పుడే పిల్లలకు మంచి ఆలోచనలు వస్తాయి. బడిలో పచ్చదనం పెరిగేలా టీచర్లు చర్యలు తీసుకోవాలి. తెదేపా అధికారంలో ఉండగా 14 డీఎస్సీలు చేపట్టాం. టీచర్లు గౌరవంగా జీవించాలి.. రాజకీయ నేతల చుట్టూ తిరగకూడదు. ప్రతిభావంతులైన టీచర్లను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్నాం. టెలికామ్, ఐటీ గురించి ముందే ఊహించా.. ఈ విషయం అప్పటి ప్రధానికి చెప్పా. ఆనాడు మేం చేసిన పునాది వల్లే హైదరాబాద్ రూపురేఖలు మారాయి. ఇప్పుడు ఏ దేశానికి వెళ్లినా మన తెలుగువాళ్లు కనిపిస్తారు. విదేశాల్లో ఎక్కువ సంపాదించేది కూడా తెలుగువాళ్లే. టెక్నాలజీని వాడుకుంటేనే అందరికంటే ముందుకెళ్లగలం. ఏఐ, క్వాంటం, డేటా సెంటర్లు, డ్రోన్లు, రోబోటిక్స్ వచ్చాయి" అని చంద్రబాబు అన్నారు.

## ఎవరినిపడితే వారిని భాజపాలోకి చేర్చుకోం: మురళీధర్‌రావు



హైదరాబాద్: మాజీ మంత్రి కొండా సురేఖ ను భాజపాలో చేర్చుకుంటారనే ప్రచారంపై ఆ పార్టీ సీనియర్ నేత మురళీధర్‌రావు స్పందించారు. ఎవరినిపడితే వాళ్లను పార్టీలో చేర్చుకోబోమని వ్యాఖ్యానించారు. "కాంగ్రెస్‌లో సంక్షోభం ప్రారంభమైంది. దాన్ని పక్కదారి పట్టించేందుకే ఇలాంటి కథనాలు వస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం భాజపానే" అని మురళీధర్‌రావు అన్నారు.

## మోదీ తెలివైన వారు..

### ఆయన చెప్పినట్లు చేయాలి: బెల్జియం ప్రధాని

మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీపై బెల్జియం ప్రధాని బార్ట్ డె వెవర్ ప్రశంసలు కురిపించారు. అత్యంత స్ఫూర్తిదాయకమైన ప్రపంచ నేతల్లో ఆయన ఒకరని ప్రశంసించారు. మోదీ చాలా తెలివైన వారని.. అస్థిరమైన ప్రపంచ పరిస్థితుల మధ్య ఆయన అనుసరిస్తున్న విధానం ప్రత్యేకంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఏదైనా బాగా ఆలోచించే చెప్తారని.. ఆయన చెప్పినట్లు చేయాలన్నారు.

"గతంలో భారత పర్యటనకు రావాలనుకున్న సమయంలో కొవిడ్ ప్రబలడంతో పర్యటన రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఎట్టకేలకు ఇక్కడికి చేరుకోవడం ఆనందంగా ఉంది. మోదీని కలవడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. ఆయన్ను అత్యంత స్ఫూర్తిదాయకమైన ప్రపంచ నాయకుల్లో ఒకరిగా భావిస్తా. చాలా మంది ప్రపంచ నేతల మాటలు విన్నప్పుడు ఆందోళన, అభద్రతా భావం కలుగుతుంది. కానీ.. మోదీ మాట్లాడితే ఆయన చెప్పినట్లు చేయాలనిపిస్తుంది. చాలా స్ఫూర్తి పొందొచ్చు. ఆయన పాలనలో భారత్ అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోంది" అని బెల్జియం ప్రధాని పేర్కొన్నారు.

ప్రపంచ వేదికపై పెరుగుతున్న భారత్ పాత్ర..

ప్రపంచ వేదికపై భారత్ పాత్ర కీలకంగా మారిందని బార్ట్ డె వెవర్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా.. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను అభివర్ణించారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితి సమయంలో బ్రస్సెల్స్ ఇప్పుడు భారత్‌ను ఒక కీలక, విశ్వసనీయ భాగస్వామిగా చూస్తోందన్నారు. ఆ దేశంతో బంధాలను ఆర్థికంగా, రాజకీయంగానే కాకుండా వ్యూహాత్మకంగానూ మరో స్థాయికి తీసుకెళ్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

### ట్రంప్‌పై పరోక్ష విమర్శలు..

ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ (ఇతిహశ్రీం ఎతీఎజు) విధిస్తున్న సుంకాలపై బెల్జియం ప్రధాని పరోక్ష విమర్శలు చేశారు. 'ఈ రోజుల్లో అడ్డంకులు పెంచాలని, మార్కెట్లను మూసివేయాలని, సుంకాలు విధించాలని చాలా మంది పిలుపునిస్తున్నారు. కొందరు ఈ రోజు తీసుకున్న నిర్ణయాన్ని రేపు రద్దు చేస్తారు. ఎల్లుండి మళ్లీ పునరుద్ధరిస్తారు. నేను ఎవరి గురించి మాట్లాడుతున్నానో మీకు తెలిసే ఉంటుంది. అటువంటి వారి వల్ల ప్రపంచ వాణిజ్యమే ప్రమాదంలో పడే అవకాశం ఉంది. స్వేచ్ఛా మార్కెట్లు, బలమైన ఆర్థిక భాగస్వామ్యాల వల్లే అభివృద్ధి సాధ్యమవుతుంది' అని వ్యాఖ్యానించారు.

## జమ్మూకశ్మీర్‌లో లష్కరే కమాండర్ హతం

మొదటిపేజీ తరువాయి

పాకిస్థాన్ కేంద్రంగా పని చేస్తున్న నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయ్యిబా కమాండర్‌ను జమ్మూకశ్మీర్‌లో భద్రతాబలగాలు మట్టుబెట్టాయి. కొంతకాలంగా ఉగ్రవాది యాసిర్ కదలికలపై నిఘా పెట్టిన భద్రతా బలగాలు శుక్రవారం యూసిమార్గ్ (ఔఐంమిఖీష)లో అతడిని గుర్తించాయి. ఇరువర్గాల మధ్య జరిగిన కాల్పుల్లో యాసిర్ హతమైనట్లు అధికారులు వెల్లడించారు.

శుక్రవారం యూసిమార్గ్‌లోని పర్వత ప్రాంతాల్లో గాలింపు చేపట్టిన భద్రతా బలగాలపై ఓ ఉగ్రవాది కాల్పులు జరిపాడు. దీంతో కొనసాగిన ఎదురు కాల్పుల్లో అతడు మరణించాడు. హతమైన ఉగ్రవాదిని యాసిర్‌గా గుర్తించినట్లు శనివారం కశ్మీర్ పోలీసులు వెల్లడించారు. యాసిర్ గతంలో లష్కరే తయ్యిబాకు చెందిన ఓ ఉగ్రముఠాలో సభ్యుడిగా ఉండేవాడు. ఏదాది క్రితం ఆ బృందం నుంచి విడిపోయి, స్వతంత్రంగా ఉగ్ర కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడు. పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడిన ముగ్గురు లష్కరే ఉగ్రవాదులతో అతడికి సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆ సమయంలో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఉగ్రవాదుల ఫొటోలో యాసిర్ కూడా ఉండడం గమనార్హం. దీంతో కొంత కాలంగా అతడి కదలికలపై భద్రతా బలగాలు నిఘా ఉంచాయి.

మే 2024లో పూంఛ్‌లో భారత వైమానిక దళం కాన్వాయ్‌పై దాడి.. అదే ఏడాది అక్టోబరులో సోనామార్గ్ సమీపంలో కార్మికులపై దాడి, 2024 డిసెంబర్‌లో బోటా పత్రిలో సైన్యంపై దాడి వంటి ఘటనల్లో అతడి ప్రమేయం ఉంది. పూంఛ్ నుంచి యూసిమార్గ్ మీదుగా పుల్వామాలోని షకిపోరా వైపు ఉగ్రవాదుల కదలికలు ఉన్నట్లు నిఘా వర్గాలు తెలపడంతో ఈ ఆపరేషన్ చేపట్టినట్లు సైనికాధికారులు వెల్లడించారు. ఉగ్రవాదుల కోసం వారం రోజులుగా మాటువేసినట్లు తెలిపారు. యాసిర్‌తో పాటు మరికొందరు ఉగ్రవాదులు కూడా ఉన్నారని, మిగతా వారికోసం గాలింపు కొనసాగుతోందన్నారు.

## ఝీరాం వ్యాలీలో మావోయిస్టుల దాడి కేసు..

మొదటిపేజీ తరువాయి

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో పదముూడేళ్ల క్రితం మావోయిస్టులు జరిపిన దాడిలో (ఝీఖీజర్ ఖ్ఘఏ 2013) కాంగ్రెస్ నేతలు సహా 29 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ కేసు విచారణ పూర్తి చేసిన ప్రత్యేక ఎన్ఐఏ కోర్టు.. పది మందిని దోషులుగా తేలుస్తూ తీర్పు వెలువరించింది. వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. వీరందరికీ సెప్టెంబర్ 16న న్యాయస్థానం శిక్ష ఖరారు చేయనుంది. విచారణ సమయంలో దాదాపు 101 మంది సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసినట్లు న్యాయస్థానం వెల్లడించింది.

బస్తర్ జిల్లాలోని ఝీరాం వ్యాలీలో 2013లో కాంగ్రెస్ పరివర్తన్ ర్యాలీ నిర్వహించింది. ఆ సభను లక్ష్యంగా చేసుకున్న మావోయిస్టులు మెరుపు దాడి చేశారు. ఆ ఘటనలో కాంగ్రెస్ నేతలు, భద్రతా సిబ్బంది, సామాన్యులు సహా 29 మంది మృతి చెందారు. మరో 30 మంది గాయాలపాలయ్యారు. కాంగ్రెస్ రాష్ట్ర అగ్ర నాయకత్వం తీవ్రంగా నష్టపోయింది. నాటి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు నందకుమార్ పటేల్, ఆయన కుమారుడు దినేశ్, అసెంబ్లీలో మాజీ విపక్ష నేత మహేంద్ర కర్మా, కేంద్ర మాజీ మంత్రి విద్యా చరణ్ శుక్లా, సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఉదయ్ ముదిలియార్ తదితరులు ప్రాణాలు కోల్పోయిన వారిలో ఉన్నారు. అయితే, ఈ తీర్పును ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ చేస్తామని డిఫెన్స్ లాయర్ పేర్కొన్నారు.

## నదిని శుభ్రం చేసిన బిట్టూ.. జాబ్ ఆఫర్ చేసిన నెదర్లాండ్స్ సీఈవో



మధ్యప్రదేశ్‌లో ఇటీవల అజ్నార్ నదిని శుభ్రం చేసిన ఓ 20ఏళ్ల యువకుడు 'బిట్టూ తబహా' ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తోన్న విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో ఇటీవల వైరల్‌గా మారిన అతడికి నెదర్లాండ్స్‌కు చెందిన ఓ స్వచ్ఛంద సంస్థ ఉద్యోగం ఆఫర్ చేసింది. పర్యావరణ పరిరక్షణపై బిట్టూ చూపిన చొరవకు ముగ్ధుడైన డచ్ సంస్థ సీఈవో బోయన్ స్లాట్.. తమతో కలిసి పనిచేయాలంటూ ఆన్‌లైన్‌లో ఆహ్వానించడం విశేషం.

మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లా బియోరా పట్టణానికి చెందిన సురేంద్ర సింగ్ చౌహాన్ (బిట్టూ తబహా) డిగ్రీ చదువుతున్నాడు. స్థానికంగా ప్రవహించే అజ్నార్ నది ప్లాస్టిక్ వ్యర్థాలతో డంపింగ్ యార్డుగా మారడాన్ని చూసి ఎలాగైనా శుభ్రం చేయాలని నిశ్చయించుకున్నాడు. ఈత రాకున్నా.. గ్లౌజులు, బూట్లు లేకపోయినా.. వ్యర్థాలు తొలగించే పని (జశ్రీఖణ-బజు వీఱంంఱశీఅ) మొదలుపెట్టాడు. మధ్యలో కొందరు స్నేహితులు తోడుగా నిలవడంతో కొన్ని నెలల్లోనే పూర్తిచేశాడు. ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన బిట్టూ ప్రయాణం ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది.

# ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు వెంటనే విడుదల చేయాలి

**-జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి**
**-1,000 రోజుల కాంగ్రెస్ పాలనపై విద్యార్థులు, యువత మహా నిరసన**
**-దేవరకొండలో భారీ ర్యాలీ, మహాధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 5.దేవరకొండ. జిల్లా. నల్గొండ**






కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తవుతున్నా విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆరోపించారు. విద్యార్థులు, యువత సమస్యల పరిష్కారం కోసం శనివారం దేవరకొండ పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్‌స్టాండ్ వరకు కొనసాగగా, అనంతరం అక్కడ మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు, విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు విడుదల కాక వేలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ప్రభుత్వం రూ.8,832 కోట్లు బాకీ పడిందని, వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కరోనా కష్టకాలంలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏటా సుమారు రూ.2 వేల కోట్లను ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఖర్చు చేసిందని, పదేళ్లలో సుమారు రూ.20 వేల కోట్లు వెచ్చించి పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందేలా చర్యలు తీసుకుందని రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఫీజు బకాయిలను సైతం బీఆర్ఎస్ ప్రభుత్వమే చెల్లించిందని అన్నారు. నేడు ఫీజులు అందక రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదమని రవీంద్ర కుమార్ అన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు మూసివేయడం, గురుకులాల్లో విద్యార్థుల సమస్యలు, మరణాలు చోటుచేసుకోవడం, విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్లపైకి రావడం విద్యా ప్రమాణాల పెంపునకు నిదర్శనమా అని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కనీసం యూనిఫాంలు కూడా సకాలంలో అందించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు.పాలిటెక్నిక్ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు సమస్యగా మారిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేవలం రూ.5 వేల ఫీజుతో మూడేళ్లలో పూర్తయ్యే పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీ, పీపీపీ మోడల్ పేరుతో ప్రైవేటుపరం చేసే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1,000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా ఇప్పటి వరకు అమలు చేయలేదని రవీంద్ర కుమార్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలిటెక్నిక్ విద్యను ప్రోత్సహించడంతో పాటు ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు.ఉద్యోగాల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మభ్యపెడుతోందని రవీంద్ర కుమార్ విమర్శించారు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, ఖాళీల వివరాలు కూడా స్పష్టంగా లేని జాబ్ క్యాలెండర్‌ను అసెంబ్లీలో విడుదల చేశారని, అది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్‌లెస్ క్యాలెండర్ అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 1.62 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు సుమారు 16--17 వేల ఉద్యోగాలకే పరిమితమైందని ఆరోపించారు.కేసీఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలోనే గ్రూప్-1 నోటిఫికేషన్ ఇచ్చామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మభ్యపెడుతోందని అన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజులు పూర్తయినా ఒక్క నిరుద్యోగికైనా ఆ భృతి అందించిందా అని ప్రశ్నించారు. ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని, మహిళలకు నెలకు రూ.2,500, అవ్వాతాతలకు రూ.4,000 పెన్షన్, పెళ్లికి తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీల పరిస్థితి ఏమైందని నిలదీశారు.జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్ ప్రాంతాల్లోని నిరుద్యోగులతో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా అని రవీంద్ర కుమార్ సవాల్ విసిరారు.

కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ రాజీనామా చేయాలని రోడ్లపై ర్యాలీలు చేయడం కాదని, దమ్ముంటే ఎన్నికల హామీల అమలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముందు ర్యాలీలు నిర్వహించాలని అన్నారు.ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైన సీఎం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధుల విడుదలతో పాటు విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు.గద్దెనెక్కి 1,000 రోజులైనా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ గల్లా పట్టి నిలదీయాలని ఆయన విద్యార్థులు, యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, పల్లా ప్రవీణ్ రెడ్డి, మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, ఇస్లావత్ అభిషేక్, మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్, కౌన్సిలర్లు పొట్ట మురళి, పొట్ట మధు, సర్పంచులు హరికృష్ణ, కిషన్, వెంకటేష్, ఇలియాస్ పటేల్, వాజిద్ పాషా, ముదిగొండ హరిదాస్, షేక్ జమీర్ బాబా, సయ్యద్, షేక్ ఇస్మాయిల్,పగిడిమర్రి సతీష్,ఎర్ర విజయ్, పుణ్యమూర్తి లింగం,పంది హరికృష్ణ,మూడవత్ రుప్లా, చాట్ల ప్రశాంత్, కొమ్ము ఉదయ్, తరి గోవర్ధన్, బత్తుల ఆంజనేయులు, అశోక్,శివ,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం: శిక్షకులకు సన్మానం

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 5.దేవరకొండ. జిల్లా. నల్గొండ**



దేవరకొండ పట్టణంలోని విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ బాషా చౌహాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సొసైటీలో సేవలందిస్తున్న మహిళా శిక్షకులను ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా టైలరింగ్ టీచర్ ఎన్. శాంతి, కంప్యూటర్ టీచర్ బి. నిహారిక, బ్యూటీషియన్ టీచర్ కె. కవితలను శాలువాలతో ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. అనంతరం డాక్టర్ బాషా చౌహాన్ మాట్లాడుతూ. మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంలో మరియు వారిని ఆర్థికంగా నిలబెట్టడంలో ఉపాధ్యాయులు, శిక్షకుల పాత్ర ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. నిస్వార్థంగా శిక్షణ అందిస్తూ మహిళల ఉన్నతికి తోడ్పడుతున్న శిక్షకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో శిక్షణ పొందుతున్న మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ చైతన్య లో ఘనంగా ఇన్వెస్టియేటర్ సెర్మని..

**జన సముద్రం జగిత్యాల జిల్లా: సెప్టెంబర్ 5**



జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో కర్య్యులం రెండవ బ్రాంచ్ లో ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ వేడుకలు ఘనంగా జరిగాయి.. వివిధ విభాగాలలో కెప్టెన్ వైస్ కెప్టెన్ లుగా ఎన్నికైన విద్యార్థులను జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పీ కరుణాకర్ అభినందించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు వారిని వివిధ రంగాలలో నేర్పరులుగా చాలా మంచి పరిణామం.. వారి యొక్క క్రమశిక్షణను , చదువును సామాజిక స్పృహ లాంటివి నేర్పే విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం మరియు బాల్యం నుండే వారిలో నాయకత్వ లక్షణాలు అలవర్చడం చాలా మంచి పరిణామం అని అందువలన విద్యార్థులలో బాధ్యత మరియు ప్రశ్నించే తత్వం సృజనాత్మకత పెరుగుతాయని ఈ విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థ కు అభినందనలు తెలిపారు..

ఈ కార్యక్రమంలో ఏజీఎం రాజు, హై స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజు ,రెండవ బ్రాంచ్ ప్రిన్సిపాల్ సారిక, ఐపీఎల్ ఇంచార్జ్ కిరణ్, ప్రైమరీ ఇంచార్జ్ ప్రదీప్, సీనియర్ ఉపాధ్యాయురాలు వనిత పి ఈ టి మమత మరియు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# వర్షాలు సమృద్ధిగా కురవాలి.. రైతులు సుభిక్షంగా ఉండాలి





**●తీదేడు భవానీ రామలింగేశ్వర స్వామికి ఘనంగా వరుణాభిషేకం**

**చింతపల్లి, సెప్టెంబర్ 5 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు పుష్కలంగా పండాలని ఆకాంక్షిస్తూ చింతపల్లి మండలం తీదేడు గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఘనంగా వరుణాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు.తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, మహాపూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు, రైతుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, గ్రామ సుభిక్షం కోసం భక్తిశ్రద్ధలతో స్వామివారిని ప్రార్థించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజల సంక్షేమం, రైతుల అభివృద్ధి, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని స్వామివారిని వేడుకున్నామని తెలిపారు. ప్రజలందరూ ఐకమత్యంతో గ్రామ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సురభి ప్రభాకర్ శర్మ, ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్లు ఉలుపాల శేఖర్ రెడ్డి, సోనగంటి గోవర్ధనాచారి, పీఏసీఎస్ డైరెక్టర్ తిరుమణి పాపయ్య, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# విశిష్ట ప్రతిభా పురస్కారం అందుకున్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5, 2026:**



రాష్ట్రంలోని కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో విద్యా పరిపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రతిష్ఠాత్మక ప్రతిభా పురస్కారం--2026 ను అందుకున్నారు. 2026--27 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్య సాధనలో మంచిర్యాల జిల్లా విశిష్ట ప్రతిభ కనబరిచింది. 2025--26లో 43 వేల 72 మంది విద్యార్థులు ఉండగా, 2026--27లో ఈ సంఖ్య 45 వేల 626కు పెరిగి 2 వేల 554 మంది అదనంగా చేరారు. 2024--25తో పోలిస్తే రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు 10.34 శాతం పెరిగింది. జిల్లాలోని 282 ప్రభుత్వ పాఠశాలలలో 10 శాతానికి పైగా అదనపు నమోదు సాధించగా, మందమర్రి, నస్పూర్, జైపూర్, హాజీపూర్, భీమారం మండలాలలో 10 శాతానికి పైగా నమోదు పెరిగింది. అలాగే 2026--27లో 4 వేల 346 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలను వీడి ప్రభుత్వ పాఠశాలలలో చేరడం ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులలో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎం ఐ ఎస్, సి సి ఓ లు, సి ఆర్ పి ల సమన్వయంతో చేపట్టిన కార్యాచరణ, నిరంతర పర్యవేక్షణ, సమష్టితో జిల్లాలో విద్యాభివృద్ధి సాధ్యపడింది. మంచిర్యాల జిల్లాకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు లభించింది.

# ప్రగతి పథంలో తెలంగాణ రాష్ట్రం,






**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5, 2026:**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తి అయినందున రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇందారం నుండి జైపూర్ వరకు 1000, ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు అవుతున్నందున, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని, మహిళలకు ఫ్రీ బస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, బీసీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ, అలాగే అనేక రకమైన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల కోసం చేపడుతున్నట్టు, చెన్నూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉంచేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల విశ్వంభర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, ముక్త శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ముదిరిన భూ వివాదం అధికారుల జోక్యం కోరిన భూ యజమాని

**చింతపల్లి, సెప్టెంబర్ 5 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**



చింతపల్లి మండలం గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్ పరిధిలోని సర్వే నంబర్ 117లో ఉన్న 6 ఎకరాల 27 గుంటల భూమికి సంబంధించిన వివాదంలో తనపై, తన కుటుంబ సభ్యులపై దాడులు జరుగుతున్నాయని భూ యజమాని జక్కా రామ్‌రెడ్డి ఆరోపించారు.శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ భూమిని 2025 ఫిబ్రవరి 3న కొందూరు జగన్మోహన్ వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపారు. దేవరకొండ కోర్టు ఇంజక్షన్ స్టే ఆర్డర్ ఉన్నప్పటికీ, కొంతమంది స్థానిక వ్యక్తులు చట్టాన్ని పట్టించుకోకుండా దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.మహిళలను సైతం చూడకుండా రాళ్లతో దాడి చేశారని, తమ కుటుంబానికి భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు.భూమికి సంబంధించిన పత్రాలు, కోర్టు ఆదేశాలను పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, వివాదం పరిష్కారమయ్యే వరకు శాంతిభద్రతలు కల్పించాలని జక్కా రామ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే దాడులకు పాల్పడిన వారిపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని అధికారులను కోరారు.

# శ్రీ ఆత్మలింగ మహాగణపతి దేవస్థానంలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 05 ( జనసముద్రం న్యూస్ ప్రతినిధి)**



మల్కాజిగిరి బాలసరస్వతి నగర్‌లోని శ్రీ ఆత్మలింగ మహాగణపతి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం శనివారం ఆలయ అర్చకులు శివశర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, మూలమంత్ర హోమం, యంత్ర ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, ఆలయ దిగ్బలి, మహా పూర్ణాహుతి తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా పూర్తి చేశారు.ఈ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై శ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పులిపాక కృష్ణమూర్తి, పులిపాక కాంతారావు, దేశం యాదగిరి గౌడ్, గుజ్జుక వెంకటేష్, బోడికే మనోహర్, బి. మహేష్, ఎస్.వి. కృష్ణారెడ్డి, శ్రీనివాస్, గోపాల్, డి. మహేష్, మధు గౌడ్, సంపత్, అంబదాస్, సురేందర్‌తో పాటు మహిళా భక్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతి లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5,3026:**







ప్రభుత్వ అనుమతి లేకుండా వ్యవసాయ భూములలో వెంచర్లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని భీమారం గ్రామపంచాయతీ కార్యదర్శి పెద్దల మల్లేష్ అన్నారు, భీమారం గ్రామపంచాయతీ పరిధిలో గ్రీన్ సిటీ డెవలపర్స్, నందనం ఫామ్ స్టేస్, ఆధ్వర్యంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా వెంచర్ ఏర్పాటు చేస్తున్నందున నిర్వాహకులకు నోటీసులు అందజేయడం జరిగిందని, ప్రభుత్వ అనుమతి తీసుకుని వెంచర్లు ఏర్పాటు చేయాలని, అలా కాకుండా ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా వెళ్తే చర్యలు తప్పవని అన్నారు

# ప్లంబర్ యూనియన్ మూడోవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష






**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్లంబర్ యూనియన్ మమ్మల్ని ఎవరిని గుర్తించడం లేదు అంటూ మూడవ రోజుకు చేరిన నిరాహార దీక్ష వారికి కావలసిన డిమాండ్లు ప్లంబర్ హెల్త్ ఇన్సూరెన్స్ అర్హులైన వారికి లేబర్ కార్డు బిల్డింగ్ దగ్గర సేఫ్టీ ప్రైవేట్ స్కూల్లోరాయితీ ఇవ్వాలి పిల్లలకు 50% రాయితీ ఇవ్వాలి బిల్డర్లు మేస్త్రి యూనియన్ లో ఉన్న ప్లంబర్లకు మాత్రమే పని ఇవ్వగలరు ప్రైవేట్ ఆస్పత్రిలో 50% రాయితీ ఇవ్వాలి ప్లంబర్ సంఘానికి ఇందిరమ్మ ఇల్లు కింద భవనం మంజూరు చేయాలి ప్లంబర్కు సేఫ్టీ టిక్కెట్ ఇవ్వాలి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి మున్సిపాలిటీ మా యొక్కప్లంబర్ యూనియన్ అనుసంధానం చేయాలి మున్సిపల్ ప్లంబర్ బయట బిల్డింగ్ పనిచేయరాదు సిరిసిల్ల వారికి ప్రాధాన్యత ఇవ్వాలి ఈరోజు మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వగా అర్హులకు ఇంద్రమ్మ ఇల్లు పని చేపించడానికి హామీ ఇవ్వడం జరిగింది అలాగే ఆర్డీవో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు పని కల్పించేలా చేపిస్తామని సానుకూలంగా స్పందించారు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్లంబర్లను గుర్తిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్లంబర్ యూనియన్ ప్రెసిడెంట్ జీడి రాజు కుమార్ వైస్ గుంటూకు రాజేశం ప్రధాన కార్యదర్శి మాదాస్ దేవయ్య జనరల్ సెక్రటరీ మౌలానా అజీమ్ కోశాధికారి ముకుందం మహేందర్ సలహాదారులు సందీప్ సంతోష్ మురళి రాము లక్ష్మణ్ సమ్మయ్య ప్లంబర్ పాల్గొనడం జరిగింది

# భూభారతి, 22ఏ అవకతవకలపై బీజేపీ మహాధర్నా.



**చింతపల్లి, సెప్టెంబర్ 5 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

భూభారతి రెవెన్యూ పోర్టల్‌లోని లోపాలు, సెక్షన్ 22ఏ పేరుతో పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ తెలంగాణ బీజేపీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో చేపట్టిన రెండు రోజుల మహాధర్నాలో బీజేపీ మాజీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు, వెంకటంపేట మాజీ ఉపసర్పంచ్ ధరణిపతి రమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల పక్కా పట్టా, రిజిస్టర్డ్ సేల్ డీడ్ ఉన్న ప్రైవేట్ భూములు కూడా 22ఏ జాబితాలో చేరుతున్నాయని ఆరోపించారు. ఒకే సర్వే నంబర్‌లో కొంత ప్రభుత్వ భూమి ఉందనే కారణంతో మొత్తం సర్వే నంబర్‌ను బ్లాక్ చేయడం వల్ల రైతులు భూమిని విక్రయించలేక, తాకట్టు పెట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ధరణి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, భూభారతి పేరుతో మరింత గందరగోళం సృష్టిస్తోందని విమర్శించారు. నిజమైన పట్టాదారుల భూములను వెంటనే 22ఏ జాబితా నుంచి తొలగించి, రైతుల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపడుతుందని ధరణిపతి రమణారావు హెచ్చరించారు.

# కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి ఘనంగా వేడుకలు





**మల్కాజిగిరి, సెప్టెంబర్ 05 జనసముద్రం న్యూస్**

బోయిగూడ ముదిరాజ్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ మహాసభ జాతీయ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పర్యవేక్షణలో, కొరివి కృష్ణస్వామి జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు జి. దివాకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ గవర్నర్, బీజేపీ సీనియర్ నాయకుల బండారు దత్తాత్రేయ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి. హనుమంతరావు హాజరై కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ సమాజ అభ్యున్నతికి, ఐక్యతకు కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు తోటల సురేందర్ ముదిరాజ్, రాష్ట్ర యువత అధ్యక్షులు తలారి శ్రీకాంత్ ముదిరాజ్, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శారద ముదిరాజ్, గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు మాలతి ముదిరాజ్, చెన్నయ్య ముదిరాజ్, ఆంజనేలు ముదిరాజ్, ప్రకాశ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం అధ్యక్షులు ఈట లక్ష్మీనారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు చింతల సాయిబాబా ముదిరాజ్, కావాలి చంద్రశేఖర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం ముదిరాజ్, సుజాత ముదిరాజ్, దుంపల చంద్రశేఖర్ ముదిరాజ్, చంద్రయ్య ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, పిట్ల రాజు ముదిరాజ్, అరుంధతి ముదిరాజ్, రాములు ముదిరాజ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో ముదిరాజ్ మహిళా సభ్యులు, కులబంధువులు

# సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**మహబూబాబాద్ జిల్లా**

**జన సముద్రం న్యూస్ ప్రతినిధి గంగారం మండలం సెప్టెంబర్ 5.**

మడగూడ బాలుర ఆశ్రమ పాఠశాలలో భారత మాజీ రాష్ట్రపతి తత్వవేత్త ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దనసరి రామ్మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఒక విద్యార్థి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత గురువుల ప్రభావం ఎంతో ఉంటుందని విద్యా బోధనలతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ నైతిక విలువలు సామాజిక బాధ్యత దేశభక్తి వంటి మంచి లక్షణాలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి విద్య ప్రధాన ఆధారమని విద్యను అందించే ఉపాధ్యాయుల సేవలు సమాజానికి ఎంతో విలువైనవని ఆయన అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగానికి చేసిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఉపాధ్యాయ వృత్తికి ఆయన అందించిన గౌరవాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ఈసం సురేష్ హాజరై ఉపాధ్యాయ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడంలో ఉపాధ్యాయుల బాధ్యత ఎంతో గొప్పదని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన బోధన పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. పాఠశాలలోని ఉపాధ్యాయులకు గ్రామస్తులు విద్యార్థులు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సన్మానం పొందిన ఉపాధ్యాయులకు గ్రామస్తులు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దనసరి రామ్మూర్తి వార్డెన్ జజ్జరి లక్ష్మీనర్సు. పి ఈ టి నాగేశ్వరరావు ఉపాధ్యాయులు మొల్కం లక్ష్మీనర్సు చుంచ రంజిత్ రమేష్ గ్రామస్తులు సర్పంచ్ ఈసం సురేష్. సువర్ణపాక రత్నం జనగాం భద్రయ్య. తదితరులు పాల్గొన్నారు.

# ఐడీఓసీలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**జనసముద్రం జగిత్యాల జిల్లా : సెప్టెంబర్ 5**

జగిత్యాల ఐడీఓసీలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను పలువురు ఉపాధ్యాయులు అందుకున్నారు.

తెలుగు భాషా పండితుల విభాగంలో నలుగురు ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు లభించాయి. అవార్డులు అందుకున్న వారిలో జనుమంచి నర్సయ్య, గాజుల మహేందర్, మహ్మద్ హమీదుల్లాఖాన్, వల్లంపట్ల గిరీష్ కుమార్ ఉన్నారు.

అదేవిధంగా హిందీ ఉపాధ్యాయుల విభాగంలో కూడా నలుగురు ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు లభించాయి.

అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను ఆర్‌యూపీపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కట్కం నరేందర్, ప్రధాన కార్యదర్శి చందా సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు అన్నారంభట్ల సూర్యనారాయణ, రాష్ట్ర బాధ్యులు దండె రాజేందర్‌తో పాటు జిల్లా, మండల బాధ్యులు, పండిత మిత్రులు అభినందించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులకు వారు శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యారంగంలో మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.

# భీమారంలో ఉచిత వైద్య శిబిరం,






**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5, 2026:**

భీమారం గ్రామంలో శనివారం రోజున మన్విక్, ఫార్మసీ, కరీంనగర్ కు చెందిన సన్ రైజ్,ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు, ఉచిత మెగా వైద్య శిబిరంలో 200 మందికి ఉచిత గుండె, షుగర్ పరీక్షలు, నిర్వహించి మందులు అందజేసినట్లు వైద్యులు తెలియజేశారు, కరీంనగర్ సన్ రైజ్ హాస్పిటల్లో 150, బెడ్లు, 25 మంది ఫుల్ టైం డాక్టర్లు ఉన్నారని, ఆరోగ్యశ్రీ, విద్యుత్ ఉద్యోగులు, బిఎస్ఎన్ఎల్,, సింగరేణి, ఉద్యోగులకు నగదు రహిత వైద్య సదుపాయం అందుబాటులో ఉందని, భీమారం మండల ప్రజలు సన్ రైస్ హాస్పిటల్ సేవలను వినియోగించుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో భీమవరం గ్రామ వైద్యులు డాక్టర్ ఆర్. రంజిత్ కుమార్,(ఫార్మా డీ) సన్ రైస్ హాస్పిటల్, వైద్యులు డాక్టర్ రమణి, బిక్షపతి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కొప్పుల ప్రశాంత్, గోగు శ్రీనివాస్, క్యాంప్ కోఆర్డినేటర్ సతీష్, నర్సింగ్ స్టాఫ్, పాల్గొన్నారు

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని రుణవిముక్తులు కావాలి

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5, 2026 :**

భీమారం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భీమారం శాఖలో గతంలో రుణాలు తీసుకుని చెల్లించకుండా మొండి బకాయిలుగా ఉన్న ఖాతాదారులు ఈ నెల సెప్టెంబర్ 12వ తేదీ శనివారం జరగనున్న జాతీయ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకుని రుణవిముక్తులు కావాలని భీమారం శాఖ కార్యనిర్వహణ అధికారి జి. సుబ్బారెడ్డి తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా మొండి బకాయిలను వన్‌టైమ్ సెటిల్మెంట్ (ఓటీఎస్) ద్వారా పరిష్కరించుకోవాలనుకునే అర్హత కలిగిన ఖాతాదారులు సెప్టెంబర్ 10వ తేదీలోపు బ్యాంకును సంప్రదించాలని ఆయన సూచించారు. అర్హత, సెటిల్మెంట్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం ఖాతాదారులు నేరుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భీమారం శాఖను సంప్రదించాలని తెలిపారు. అదేవిధంగా, పంట రుణాలు పొందిన రైతు ఖాతాదారులు తమ రుణాలను సక్రమంగా చెల్లించి, గడువులోగా క్రాప్ లోన్ రెన్యూవల్ చేసుకోవాలని ఆయన సూచించారు. సంవత్సరంలోపు పంట రుణాలను రెన్యూవల్ చేసుకునే రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వడ్డీ రాయితీలకు అర్హత పొందే అవకాశం ఉందని తెలిపారు. రైతు ఖాతాదారులు బ్యాంకు ద్వారా అందిస్తున్న వివిధ రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, తమ కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని జి. సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు.

# నకరికల్లులో పోలీసు కానిస్టేబుల్ అరాచకాలు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నకరికల్లు మండలం, సెప్టెంబర్ 5 ;**

పల్నాడు జిల్లా నకరికల్లు మండలం నకరికల్లు పోలిస్టేషన్లో పోలీసుల తీరుపై ప్రజలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. నకరికల్లు స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న దూదేకుల నాసరవలి స్థానిక పాతూరు రామాలయం గుడి దగ్గర ఉన్నటువంటి చట్టు శ్రీనివాసరావు (లస్కర్) నివాసంలో అద్దెకు ఉంటున్నాడు. స్థానికులతో తరచూ గొడవలు. గొడవలు ఎందుకు అని చెప్పిన వారి మీద కులం పేరుతో దూషిస్తూ మరియు దురుసు ప్రవర్తనతో వ్యవహరిస్తున్న ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడంతో, తగు చర్యలు తీసుకోకపోవడంతో ప్రజల్లో పోలీసు వ్యవహారంపై అసంతృప్తి కనబడుతుంది. శనివారం నాడు ఒక మహిళను పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి హింసిస్తూ పలు వర్ణించలేని భాషలో మాట్లాడడం తిట్టడం ఆడవారిని చులకనగా చూడడం చేస్తున్నారని బాధిత మహిళ రోధిస్తూ చెప్పడం జరిగింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిజ నిజాలు తెలుసుకొని ప్రజలకు సహకరిస్తూ పోలీస్ వారి గౌరవం కాపాడుకోవాలని కోరుకుంటున్నారు.

# సామాజిక వర్గాల వారీగా ఓటర్ల పరిశీలన...




**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.05.**

మండలంలోని పెంజెంద్ర, చిత్రం గ్రామాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ మరియు అభ్యంతరాలపై ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించారు. శనివారం చేపట్టిన ఈ గ్రామ సభల్లో ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పాల్గొని, ఓటర్ల వివరాల పరిశీలన, సామాజిక వర్గాల వారీగా గుర్తింపు ప్రక్రియపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామ సభల ద్వారా ఆయా గ్రామాల్లోని ఓటర్ల జాబితాలను పరిశీలించి, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో నిర్ధారించే ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా, ఎటువంటి అర్హత కలిగిన ఓటరు వివరాలు తప్పిపోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పామర్తి దుర్గా నాగ మల్లేశ్వరరావు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 05 జనసముద్రం న్యూస్**



బీజేపీ నాయకుడు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి పీపుల్స్ లీడర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమని ఆయన అన్నారు. ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మైనంపల్లి హన్మంతరావు నాయకత్వంలో మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర కీలకం: -చైర్మన్ ఆలూరు రామ్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 5:**

విజయనగర లా కాలేజీలో టీచర్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఆలూరు రామ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. గురువులు అందించే విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికీ ఆదర్శం
–అశోక్ కుమార్ యాదవ్

దేశానికి విశేష సేవలందించిన మాజీ రాష్ట్రపతి, గొప్ప విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన కృషి, అంకితభావం, క్రమశిక్షణ ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అశోక్ పేర్కొన్నారు. మహనీయుల జీవితాల నుంచి విద్యార్థులు స్ఫూర్తి పొంది ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు జీవం పోస్తే.. గురువులు జీవితాన్ని తీర్చిదిద్దుతారరని విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి సరైన దిశానిర్దేశం చేస్తూ మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గురువుల నుంచి పొందిన జ్ఞానం, క్రమశిక్షణ,






నైతిక విలువలు విద్యార్థుల జీవితాంతం మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి సరైన మార్గంలో నడిపించడమే గురువుల బాధ్యత అని అశోక్ కుమార్ యాదవ్ అన్నారు. గురువు చెప్పే ఒక్క మంచి మాట కూడా విద్యార్థి జీవితంలో గొప్ప మార్పును తీసుకురాగలదని పేర్కొన్నారు.

విద్యార్థులు తమ గురువులను ఎల్లప్పుడూ గౌరవించాలని, విద్యార్థులు సాధించే విజయమే గురువులకు లభించే నిజమైన గౌరవమని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతో పాటు మంచి వ్యక్తిత్వం, మానవతా విలువలు పెంపొందించుకోవాలని సూచించారు విద్యార్థులు సమాజం పట్ల బాధ్యత, దేశం పట్ల ప్రేమ, ఇతరుల పట్ల గౌరవం కలిగి ఉండేలా ఎదగాలని అశోక్ కుమార్ యాదవ్ ఆకాంక్షించారు. టీచర్స్ డే సందర్భంగా తనకు విద్యను అందించిన గురువులందరినీ స్మరించుకుంటూ, ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఆలూరు రామ్ రెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ రాఘవేంద్ర చారి, వైస్ ప్రిన్సిపల్ ఎం. మహేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకున్న తుమ్మలచెరువు ఉపాధ్యాయుడు షేక్ ఫిరోజ్ బాషా

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల మండలం, సెప్టెంబర్ 5 ;**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని 05-09-2026న శనివారం నరసరావుపేటలోని శ్రీ భువనచంద్ర టౌన్ హాల్ లో జరిగిన జిల్లా స్థాయి గురుపూజోత్సవంలో, పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు ఎం.పి.పి.ఎస్ (మెయిన్) పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వర్తిస్తున్న షేక్ ఫిరోజ్ బాషా "జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ" పురస్కారాన్ని అందుకున్నారు.

ఈ వేడుకలో పల్నాడు జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) పి.వి.జె.రామారావు, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ



అరవిందబాబు, వినుకొండ శాసనసభ్యులు జి.వి. ఆంజనేయులు చేతుల మీదుగా ఆయన ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును మరియు ప్రశంసాపత్రాన్ని స్వీకరించారు. ఆటపాటలతో కూడిన వినూత్న బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థమయ్యేలా చేయడం, వారి తెలుగు మరియు ఇంగ్లీష్ చేతిరాతను ప్రత్యేకంగా తీర్చిదిద్దడం, అలాగే ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో 200 మందికి పైగా విద్యార్థుల నమోదును సాధించడంలో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా విద్యాశాఖ ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఈ అవార్డు రావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, విద్యాశాఖ అధికారులు, యుటిఎఫ్ సంఘ నాయకులు, పల్నాడు జిల్లా మరియు పిడుగురాళ్ల మండలం ఉపాధ్యాయులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# మాచర్లలో ఘనంగా జరిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 139వ జయంతి ఉత్సవాలు

- **మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన విశ్వమాత మథర్ థెరిసా 30వ వర్ధంతి వేడుకలు**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా మాచర్ల, సెప్టెంబర్ 05 ;**

స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, స్థానిక స్వామి వివేకానంద సేవాశ్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 139 వ జయంతి ఉత్సవాలు, మరియు విశ్వమాత మథర్ థెరిసా 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు, స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. ముందుగా మెట్టు గోవిందరెడ్డి స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఉన్నటువంటి పెద్దలతో కలిసి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, మరియు విశ్వమాత




మదర్ తెరిసా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ టీచర్ గా, రాష్ట్రపతిగా భారతదేశానికి వెనలేని సేవలు అందించారని అంతేకాకుండా ఆయన పుట్టినరోజు ను టీచర్స్ డే గా జరుపుకోవాలని ఆయన ఆదేశించడం చాలా ఆనందించదగ్గ విషయం అన్నారు. ఉపాధ్యాయులందరూ ఆ మహానుభావుని యొక్క అడుగుజాడల్లో నడుచుకొని ఆయన ఆదర్శాలను భావితరాల కు అందించాలని తెలియజేశారు. విశ్వమాత మదర్ తెరిసా సేవ లు వెలకట్టలేనివని, అనాధ పిల్లలకు ఆమె చేసిన సేవలు మరపురానివని ఎక్కడో వి దేశాల్లో పుట్టి భారతదేశము వచ్చి భారతదేశంలోని కుష్టు వ్యాధిగ్రస్తులకు , అనాధ పిల్లలకు సేవా చేయటం ఆమెలో నిండిన దేశభక్తికి నిదర్శనం అని తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని పేద ప్రజలకు ,సమాజానికి, దేశానికి సేవ చేయాలనీ మెట్టు గోవింద రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్టిసి ఎంప్లాయ్ రాయప్ప, వెంకటనారాయణ, రామరాజు శ్రీనివాసరావు, టి. ఇందిరా దేవి, ఆర్ స్వరాజ్యం, సుందరమ్మ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా చించినాడ వంతెన

- **వంతెనకు ఇరువైపులా ప్రొటెక్షన్ గ్రిల్స్ నిర్మించాలని స్థానిక ప్రజలు వేడుకోలు**
- **ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ఆత్మహత్యాయత్నం**
- **చించినాడ వంతెన పైనుంచి గోదావరి లోకి దూకిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు**
- **ముగ్గురు గల్లంతు ఒకరిని కాపాడిన స్థానిక మత్స్యకారులు.**

**ఎలమంచిలి సెప్టెంబర్ 5 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**

చించినాడ బ్రిడ్జిపై శనివారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. తణుకు పట్టణానికి చెందిన ఒకే





కుటుంబంలోని నలుగురు గోదావరిలోకి దూకినట్లు సమాచారం. వీరిని నంబూరి శ్రీనివాస్, ఆయన భార్య పద్మిని, కుమారుడు, కుమార్తెగా గుర్తించారు. ఈ ఘటనలో శ్రీనివాస్ భార్య పద్మినిని స్థానిక మత్స్యకారులు సురక్షితంగా రక్షించారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను తొలుత పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం తణుకు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విచమించడం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు . శ్రీనివాస్‌తో పాటు కుమారుడు, కుమార్తె గల్లంతైనట్లు సమాచారం. వారి కోసం పోలీసులు, స్థానిక మత్స్యకారులు గాలింపు చర్యలు చేపడుతున్నారు.



# ద్వారకాతిరుమల వీర్డ్ హాస్పిటల్ లో శస్త్రచికిత్సలు విజయవంతం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 5 ద్వారకాతిరుమల**

ద్వారకాతిరుమల వీర్డ్ హాస్పిటల్ నందు చిన్నపిల్లలకు నిర్వహించిన శస్త్రచికిత్సలు విజయవంతమయ్యాయి. ప్రముఖ పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్ డాక్టర్ వి.దుర్గప్రసాద్ ఆధ్వర్యంలో 60 మంది చిన్నారులకు ఉచితంగా ఆర్థోపెడిక్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో 6 మందికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శస్త్రచికిత్సలు చేశారు. ప్రతి రోగికి ముందస్తు పరీక్షలు, సరైన నిర్ధారణ, శస్త్రచికిత్స అనంతర సంరక్షణ అత్యంత జాగ్రత్తగా అందించారు. ఈ సందర్భంగా 5 మంది దివ్యాంగులకు 3డీ ప్రింట్ తో తయారు చేసిన కృత్రిమ అవయవాలు, కాలిపర్స్ ను డాక్టర్ దుర్గప్రసాద్ అందజేశారు. గుప్తా ఫౌండేషన్ చైర్మన్ ఎం.ఎం.గుప్తా సహకారంతో కాలిపర్స్ తయారు



చేశారు. అనంతరం హాస్పిటల్ చైర్మన్ ఎస్.వి.సుధాకర్ మాట్లాడుతూ... రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో సేవలను మరింత విస్తరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వి.నారాయణమూర్తి, ఐ.వి.ఆర్.సుధాకర్ రావు, ఎస్.వి.ఎన్.ఎన్.నివృత్ రావు, దేవస్థానం ఈవో త్రినాథరావు, డాక్టర్లు భవ్యచంద్ మన్నే, పి.వి.నాగేంద్రబాబు, బాలాజీ, సింధు, రమ్య, మహిత, యోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

## 20 మంది లబ్ధిదారులకు రూ.23 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన డాక్టర్ మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి




**రాయచోటి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 5**

రాయచోటి ఎస్ఎన్ కాలనీలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు అందజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు 20 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.23 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం వల్ల అనేక కుటుంబాలకు వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించుకునే అవకాశం కలుగుతోందన్నారు.

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా రమేష్ ఎన్నిక

**జనసముద్రం న్యూస్ అమడగూరు 05/09/2026**



మండల విలేకరి మంకమతక జయరాం

ఆమడగూరు మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి యనమల గంగులప్ప మండల ఉపాధ్యక్షులు మండల మండల ఉపాధ్యక్షులు ఎస్పీ నరసింహులు గౌరవ సలహాదారులుగా రామానుజులు ఆధ్వర్యంలో మహమ్మదాబాద్ మారెమ్మ గుడి దేవస్థానం ఆవరణంలోనిమహమ్మదాబాద్మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ కమిటీ అధ్యక్షులుగా గొందిపల్లి రమేష్ గ్రామ కమిటీ 18 మందిని కార్యవర్గ సభ్యులుగా నూతన కమిటీ అందరి తీర్మానాల ఆమోదం ప్రకారముఏర్పాటు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎంపిక చేశారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మండల అధ్యక్షులు యనమల గంగులప్ప మండల ఉప అధ్యక్షులుఎస్పీ నరసింహులుగౌరవ సలహాదారులు రామాంజులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాన్య పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకే శ్రీ సత్య సాయి జిల్లా ఇంచార్జ్ ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు భయాకాట్ బెనర్జీ శ్రీ సత్యసాయి జిల్లా మాజీ జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు చేశారు ఎమ్మార్పీఎస్ నూతన యువకులు యువత కీలక పాత్ర పోషించాలని ముఖ్య ఉద్దేశం యువతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు అలాగే సెప్టెంబరు 9వ తేదీ 2026చలో వరంగల్ జాతీయ సభను విజయవంతం చేయాలనిఎమ్మార్పీఎస్ ఉద్దేశాలు 10 సూచనలు సలహాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆమడగూరు మండల ఎమ్మార్పీఎస్ మండల కళాకారుల అధ్యక్షులు గుడిసిపల్లి ఆంజనేయులు మొహందాబాద్ఎమ్మార్పీఎస్ గ్రామ కార్యవర్గ సభ్యులు మాదిగ జాతి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# చిల్డ్రన్స్ పార్క్ ఐటమ్స్ మరమ్మత్తులకు రూ.15వేల సాయం...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.05.**



లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న చిల్డ్రన్స్ పార్క్‌లోని ఆట వస్తువులు(ఐటమ్స్) మరమ్మత్తుల నిమిత్తం గుడ్లవల్లేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుండి విరాళంగా ఆ చైర్మన్ వెనిగెళ్ల నాగేశ్వరరావు రూ.15వేలను కేటాయించారు. శనివారం ఆయన ఆ నగదును గుడ్లవల్లేరు లయన్స్ చైర్మన్ కల్యాణపు నవాబుకు అందజేశారు.

# విద్యుత్ మరియు ఆర్‌డబి అభివృద్ధి పనులపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష

- అన్నమయ్య జిల్లాలో మౌలిక వసతుల బలోపేతం, ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5**





రాయచోటి స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్‌లో అన్నమయ్య జిల్లా అభివృద్ధి పనులపై మంత్రులు సమగ్ర సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి, అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి,లి రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడల శాఖ మంత్రి, జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్న ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యం వహించారు.

ఈ సందర్భంగా విద్యుత్, ఆర్‌అండ్‌బీ, రవాణా శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, పెండింగ్ పనుల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవలు తదితర అంశాలపై అధికారులతో మంత్రులు సమీక్షించారు. ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న పనుల వివరాలను అధికారులు మంత్రులకు వివరించారు.

ముఖ్యంగా విద్యుత్ శాఖపై జరిగిన సమీక్షలో జిల్లాలో విద్యుత్ సరఫరా పరిస్థితి, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, సబ్‌స్టేషన్లు, విద్యుత్ లైన్ల విస్తరణ, వినియోగదారులకు మెరుగైన సేవలు తదితర అంశాలపై చర్చించారు.ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు వ్యవసాయ రంగానికి పగటిపూట విద్యుత్ సరఫరా లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. జిల్లాలో విద్యుత్ సంబంధిత సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని, అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అన్నమయ్య జిల్లాలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మరింత మెరుగుపరిచి, అభివృద్ధి పనులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రులు అధికారులకు స్పష్టం చేశారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.05.**





సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ కొనియాడారు. మండలంలోని కౌతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు విద్యా బోధనతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని ఎంపీడీఓ ఇమ్రాన్ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు బలమైన పునాది వేసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడంలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించి, వారి సేవలను అభినందించారు. అనంతరం విద్యార్థులు ఉపాయధ్యాయులు పట్ల తమ గౌరవాన్ని తెలియజేస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించారు. విద్యాభివద్ధికి తమ వంతుగా సహకారం అందిస్తామని కష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ వల్లభనేని బాబూరావు తెలిపారు. పిల్లలు రాసిన పొడుపు కథల పుస్తకాలను ప్రచురించి, వాటిని ఆవిష్కరించారు. అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో లయన్స్ సేవాభవన్‌లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గుడ్లవల్లేరు మండలంలోని తొమ్మిది హైస్కూల్స్ ప్రధానోపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ చైర్మన్ కల్యాణపు నవాబు, తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు పోలవరపు వెంకట్రావు, గుడ్లవల్లేరు ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవికుమార్, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు చౌదరి, ఎంఈఓలు జి.గోపాలరావు, సుగుణారావు, లయన్స్ ప్రతినిధులు బొప్పన శివ, చిట్టిబాబు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాల బలోపేతానికి యువత, విద్యార్థులు ముందుండాలి

- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ నరసింహ

**హైదరాబాద్, సెప్టెంబర్ 5:**

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఈటీ నరసింహ పుట్టినరోజు వేడుకలను ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు, ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ రిజిస్ట్రార్ ఉప్పరి ఎల్లేష్ ఆధ్వర్యంలో శనివారం సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఈటీ నరసింహకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈటీ నరసింహ మాట్లాడుతూ, తన పుట్టినరోజును పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి ఉద్యమంలో కలిసి పనిచేసిన పాత సహచరులు, మిత్రులు తనను గుర్తు చేసుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే అన్యాయానికి వ్యతిరేకంగా, విద్యార్థుల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం పోరాటాలు నిర్వహించిన అనుభవం తన రాజకీయ జీవితానికి ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అసమానతలు, నిరుద్యోగం, విద్యా--ఉపాధి రంగాల్లో నెలకొన్న సమస్యలపై యువత, విద్యార్థులు ప్రశ్నించే గొంతుకగా నిలవాలని పిలుపునిచ్చారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజా సమస్యలను పక్కన పెట్టి రాజకీయ లబ్ధి కోసం ప్రజలను విభజించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటిని తిప్పికొట్టేందుకు ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాదం, సామాజిక న్యాయం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు ఐక్యంగా పోరాడాలని అన్నారు.యువతే దేశ భవిష్యత్తు అని, యువతలో ప్రశ్నించే తత్వాన్ని, పోరాట స్ఫూర్తిని పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి, యువజన ఉద్యమాలను గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు విస్తరించి, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా ఉప్పరి ఎల్లేష్ మాట్లాడుతూ, విద్యార్థి ఉద్యమంలో ఈటీ నరసింహతో కలిసి పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించిన ఈటీ నరసింహకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరెన్నో సంవత్సరాలు ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాల నరసింహ, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మఠ్రి శ్రీమన్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రెహమాన్, ప్రేమ్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు కిషన్, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్‌ను విమర్శించే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదు..

- కరీంనగర్‌లో కేటీఆర్ నిర్వహించిన 'యువ సమర భేరీ' పూర్తిగా అట్టర్ ఫ్లాప్
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో యువతకు చేసిందేంటి?
- కుటుంబ వారసత్వ రాజకీయాలకు, ప్రజా పోరాటాలకు చాలా తేడా ఉంది
- కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్....

**కరీంనగర్ సెప్టెంబర్ 5**

కరీంనగర్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించిన 'యువ సమర భేరీ' కార్యక్రమం పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అయిందని , పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు యువత సమస్యలు గుర్తుకురాని కేటీఆర్‌కు, అధికారం కోల్పోయిన తర్వాతే 'యువ సమర భేరీ' పేరుతో యువత గుర్తుకు వచ్చారా అనికరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రశ్నించారు. శనివారం కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్‌పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మేయర్ కొలగాని శ్రీనివాస్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బండి సంజయ్ గురించి మాట్లాడే ముందు కేటీఆర్ తన రాజకీయ చరిత్రను ఒకసారి పరిశీలించుకోవాలని హితవు పలికారు. కార్యకర్త స్థాయి నుంచి ప్రజల మధ్య నిరంతరం పోరాడుతూ ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఎదిగిన నాయకుడు బండి సంజయ్ అయితే, కేటీఆర్ మాత్రం కుటుంబ రాజకీయ వారసత్వంతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి అని విమర్శించారు. "ఒకరు ప్రజల మధ్య నుంచి ఎదిగిన జననేత అయితే.. మరొకరు కుటుంబ వారసత్వంతో రాజకీయాల్లోకి వచ్చిన వారసుడు" అని ఆయన ఎద్దేవా చేశారు. కరీంనగర్ ప్రజలు ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారో, ఎవరు ఎన్నికల సమయంలో వచ్చి రాజకీయ డైలాగులు చెబుతున్నారో స్పష్టంగా గమనిస్తున్నారన్నారు..పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో యువతకు ఇచ్చిన హామీలు, చేసిన అన్యాయాలను కేటీఆర్ మరిచిపోయారా అని ప్రశ్నించారు. ఇంటర్ విద్యార్థుల సమస్యలు, ఆత్మహత్యలపై అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వ తీవ్ర విమర్శలకు గురైన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. యువకులకు ప్రతి నెల నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసి, వారి జీవితాలతో చెలగాట మాడారని ఆయన మండిపడ్డారు. బిఆర్ఎస్ పాలనలో ఉద్యోగ నియామకాలు, పోటీ పరీక్షలు, పేపర్ లీకేజీల వ్యవహారాలతో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందన్నారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. 317 జీవో కారణంగా ఉద్యోగులు, వారి కుటుంబాలు ఎదుర్కొన్న ఇబ్బందులకు అప్పటి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం తోనే యువత భవిష్యత్తు ప్రమాదకరంగా మారిందని ఆయన ఆరోపించారు."పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు యువత ను పట్టించుకోని కేటీఆర్ అధికారం పోయిన తర్వాతే 'యువ సమర భేరీ' తో మళ్లీ రాజకీయ డ్రామాలు మొదలుపెట్టారని " ఘాటుగా విమర్శించారు. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం బండి సంజయ్ కుమార్ చేసిన కృషి , కేంద్రం నుంచి తీసుకొచ్చిన నిధులు ప్రజలకు తెలుసన్నారు. శాతవాహన యూనివర్సిటీకి 12బీ హోదా, ఎస్ఆర్ఆర్ కళాశాలకు అటానమస్ హోదా సాధించడంలో బండి సంజయ్ కృషి కీలకమని తెలిపారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి, నగరంలోని మౌలిక వసతుల కల్పనకు కేంద్ర నిధులు అందేలా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.సిరిసిల్ల అభివృద్ధికి కేటీఆర్ తెచ్చిన నిధులెన్ని? ఆయన ప్రశ్నించారు.కరీంనగర్ అభివృద్ధిపై మాట్లాడుతున్న కేటీఆర్.. ముందుగా తాను ప్రాతినిధ్యం వహించిన సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంతమేరకు నిధులు తీసుకొచ్చారో ప్రజలకు చెప్పాలని సవాల్ విసిరారు. "పదేళ్లు అధికారంలో ఉన్న కేటీఆర్.. సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి నయాపైసా తెచ్చినవా?" అని ఆయన నిలదీశారు. కేసీఆర్, బోయినపల్లి వినోద్ కుమార్ లాంటి వారు ఎంపీలుగా ఉన్నప్పుడు కరీంనగర్‌కు ఏవిధమైన నిధులు తెచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఎన్ని సభలు పెట్టినా, ఎంత పెద్ద రాజకీయ నినాదాలు చేసినా యువతను మోసం చేసిన బీఆర్ఎస్ చరిత్రను కరీంనగర్ ప్రజలు మరిచిపోరన్నారు.. కేటీఆర్ రాజకీయ విమర్శలు మాని, పదేళ్ల పాలనలో ప్రజలకు యువతకు జరిగిన అన్యాయాలపై ముందుగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ అభివృద్ధికి ఎవరు కృషి చేస్తున్నారో, రాజకీయ ప్రయోజనాల కోసం ఎవరు వస్తున్నారో ప్రజలు ఇప్పటికే స్పష్టంగా అర్థమైందని మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి, చొప్పరి జయశ్రీ, మాసం గణేష్, భూపతి రవీందర్, మేకల వెంకటేష్, ఒంటెల సత్యనారాయణ రెడ్డి, ఎన్నం ప్రకాష్, గాజ శివరాం, కర్రె అనిల్, పొన్నం మొండయ్య, కొలిపాక శ్రీనివాస్, సాధినేని మునిందర్ పాల్గొన్నారు

# విద్యుద్దీపాలంకరణతో వెంకన్న సన్నిధి...



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.05.**

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలో శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయం విద్యుద్దీపాలంకరణతో వెలుగొందుతోంది. ఇదే ప్రాంగణంలో మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేతలు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు నిర్మించిన శ్రీ సుదర్శన వెయ్యికాళ్ల మండపం విద్యుద్దీపాలంకరణతో శోభిల్లుతోంది. స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేస్తున్న భక్తులను ఈ దీపాలంకరణ ఆకర్షిస్తోంది.

# ఈనెల 9వ తేదీన విజయవాడలో జరగనున్న..

## ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యాక్షన్ కమిటీ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, సెప్టెంబర్ 5;**

జొన్నలగడ్డ లోని 220 కేవీ విద్యుత్ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సిపిడిసిఎల్ వైస్ ఛైర్మన్ పి. శ్రీనివాసరావు రాష్ట్ర సదస్సు గోడ పత్రికను శనివారం ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులందని సంస్థ లో రెగ్యులర్ చేయాలని, దళారీ వ్యవస్థ ని రద్దుచేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలంగాణ తరహాలో రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న కార్మికులందరూ సదస్సుకు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం కు విచ్చేసిన పల్నాడు జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ విద్యుత్ కార్మికులందరికీ రెగ్యులర్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికులు చేయు పోరాటాలకు సంఘీభావం మద్దతుగా ఏఐటీయూసీ ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దర్శిరాజు, ఎం గోపి, నాగలక్ష్మి, అవినాష్, పోలేష్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిదేళ్లగా వద్ద రైతుకు భరోసా ఏది?

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.05.**



తొమ్మిదేళ్లగా రైతు భరోసా, అన్నదాత సుఖీభవ, పి.యమ్. కిసాన్ పథకాలు మంజూరు కాని 75ఏళ్ల సీనియర్ సిటిజన్ గోలి చిట్టి బాబు అనే రైతు ఇంకా ఉన్నారంటే ఏ మాత్రం అతిశయోక్తి కాదు. కష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, పమిడిముక్కల గ్రామానికి చెందిన గోలి చిట్టి బాబుకు కపిలేశ్వరపురం గ్రామంలో, ఖాతా నెం 4317, సర్వే నెంబర్లు 733--2, 734--1,733--1,లలో య.1.24 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. సీనియర్ సిటిజన్, 75ఏళ్ల వద్ధుడైన గోలి చిట్టిబాబుకు గత తొమ్మిదేళ్ల నుంచి రైతు భరోసా, అన్నదాత సుఖీభవ, పి.యమ్. కిసాన్ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా... రైతుల సంక్షేమం కోసం అనేక గ్రామాలలో గ్రామసభలు పెట్టి రైతులతో ముఖాముఖి మాట్లాడినా రైతుల సంక్షేమం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్న చందంగా ఉంది. చిట్టిబాబుకు ఎలాంటి రైతు సంక్షేమ పథకాలను వర్తింపజేకుండా అడ్డుకున్న వ్యవసాయాధికారులపై చర్యలు తీసుకోవాలని యు.యఫ్ ఆర్.టి.ఐ డిమాండ్ చేస్తుంది. పి.యమ్. కిసాన్, అన్నదాత సుఖీభవ పృథకాలను బాధిత రైతు చిట్టిబాబుకు వెంటనే మంజూరు చేయాలని యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్.టి.ఐ. క్యాంపెయిన్ ప్రతినిధులు జంపాన శ్రీనివాసగౌడ్, బేతపూడి జోగేశ్వరరావు డిమాండ్ చేస్తున్నారు.

# మాస్కోకు ట్రంప్ దూతలు!

కీవ్: ఉక్రెయిన్‌పై దాడుల్ని రష్యా మరింత ఉద్ధృతం చేసింది. తాజాగా రష్యా ప్రయోగించిన డ్రోన్ ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని భద్రతా విభాగం కేంద్ర కార్యాలయాన్ని ధ్వంసం చేసింది. ఒకవైపు అమెరికా ఆధ్వర్యంలో శాంతి చర్చలకై సన్నాహాలు జరుగుతుండగా రష్యా ఇలాంటి దాడులకు పాల్పడుతోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ శుక్రవారం ఆరోపించారు. మరోవైపు శాంతి చర్చల్లో పాల్గొనేందుకు అమెరికా దౌత్య ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జారెడ్ కుష్నర్‌లు వచ్చే వారం మాస్కో, కీవ్ నగరాల్లో పర్యటించనున్నారు. వీరి పర్యటన నేపథ్యంలో రష్యాపై కాల్పుల విరమణ పాటించనున్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు.

# ఆలయ పునరుద్ధరణకు చర్యలు: పాక్

ఇస్లామాబాద్: వందేళ్ల చరిత్ర ఉన్న ఒక ఆలయాన్ని తమ దేశంలో ఉద్దేశపూర్వకంగా కూల్చివేసినట్లు వచ్చిన ఆరోపణల్ని పాకిస్థాన్ శుక్రవారం తిరస్కరించింది. వర్షం కారణంగా కూలిపోయిన ఆ ఆలయాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టామని పాక్ పేర్కొంది. పాకిస్థాన్‌లోని పంజాబ్ రాష్ట్రం సిరాజ్ గ్రామంలో ఈ ఆలయం ఉంది. ఆలయ కూల్చివేతను భారత్ బుధవారం ఖండించిన సంగతి తెలిసిందే. భారత్ ఆరోపణ రాజకీయ దురుద్దేశాలతో కూడుకొని ఉందని పాకిస్థాన్ విదేశాంగ శాఖ పేర్కొంది.

# ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా
# ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్యలు





జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5
బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.

దుమ్ముగూడెం మండలం చిన్నబండి రేవు గ్రామానికి చెందిన తెల్లం మహేష్ బ్రెయిన్ స్ట్రోక్‌తో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇరువురు స్వయంగా నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి మహేష్‌ను పరామర్శించారు.
వైద్యులతో మాట్లాడి మహేష్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని,మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.
అనంతరం మహేష్ కుటుంబసభ్యుల ను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.
ధైర్యంగా ఉండండిడ మహేష్ త్వరగా కోలుకుంటాడు. మీ కుటుంబానికి మేము అండగా ఉంటాం" అంటూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.
దీంతో మహేష్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సహాయ పోస్ట్‌మాస్టర్ గొంగళ్ళ నాగభూషణానికి ఘన వీడ్కోలు



బోయినపల్లి, సెప్టెంబర్ 5,(జనసముద్రం)

కరీంనగర్ జిల్లా బోయినపల్లి మండల తపాలా శాఖలో సహాయ శాఖ పోస్ట్‌మాస్టర్‌గా 37 సంవత్సరాలు సేవలందించిన గొంగళ్ళ నాగభూషణం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా తపాలా శాఖ అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.తపాలా శాఖతో పాటు దేశానికి ఆయన అందించిన అంకితభావం, కృషి, నిబద్ధతను అధికారులు, సిబ్బంది ప్రశంసించారు.
విధి నిర్వహణలో సహోద్యోగులకు, ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాగభూషణానికి మంచి ఆరోగ్యం, సంతోషం, సుదీర్ఘమైన ప్రశాంత జీవితం కలగాలని ఆకాంక్షించారు.పదవీ విరమణ అనంతర జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఓ, ఎస్‌పీఎం, బోయినపల్లి మండల తపాలా శాఖ అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సూరారం ప్రజల చిరకాల కల నెరవేర్చిన మంత్రి పొన్నం
# సూరారం గ్రామానికి బస్సు ట్రయల్ రన్




ఎల్కతుర్తి, సెప్టెంబర్ 5: (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామ మహిళలు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. మహిళల విజ్ఞప్తికి స్పందించిన మంత్రి బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టారు.ఈ నేపథ్యంలో శనివారం హనుమకొండ నుంచి సూరారం గ్రామానికి ట్రయల్‌గా బస్సును నడిపించి, రాకపోకలకు అనుకూలతను అధికారులు పరిశీలించారు. గ్రామానికి బస్సు సౌకర్యం అందుబాటులోకి రానుండటంతో ప్రజలు, ముఖ్యంగా మహిళలు హర్షం వ్యక్తం చేశారు.బస్సు సౌకర్యంతో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, ఇతర ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని గ్రామస్తులు తెలిపారు. తమ విజ్ఞప్తికి స్పందించి బస్సు సౌకర్యం కల్పిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూరారం గ్రామ అధ్యక్షుడు బచ్చు శ్రీధర్ రావు, సర్పంచ్ నీల కొమురయ్య, ఉపసర్పంచ్ మేకల బాబు, కుర్ర ప్రకాష్, చల్లూరి వేణు, మహమ్మద్ జావిద్, మొలుగూరి భాస్కర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్, పి. సంపత్, చత్రపతి, గ్రామపంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.


# శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో
# మహా అన్నదాన కార్యక్రమం



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, సెప్టెంబర్ 5;

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గత రెండు సంవత్సరముల నుండి ప్రతి శనివారం మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ఈ శనివారం దాతలుగా కీర్తిశేషులు ఏనుగుల రామయ్య ధర్మపత్ని అంజమ్మ జ్ఞాపకార్థం 300 మందికి అన్నప్రసాద భోజనాలకు సహకరించిన వారు వారి మనవడు ఏనుగుల నిఖిల్ అభినవ్ మరియు కుటుంబ సభ్యులు సహకారం అందించారు. దాత మాట్లాడుతూ.. పొరుగూరు వారు వ్యాపార పనుల మీద వచ్చిన వారికి, పేదలకు, భక్త మహాశయులకు ఈ సేవా కార్యక్రమం ఎంతో ఉపయోగంగా ఉందని తెలిపారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు , అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, చింతల శారద, కజ్జం రామలక్ష్మి, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, గుండా మహేశ్వరి, చిన్ని అనంతలక్ష్మి, పల్లా బాను తేజ, కొల్లిపర. ప్రత్యూష, సూరే.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 26 ఏళ్ల అంకితభావానికి గుర్తింపు
## జీవశాస్త్ర ఉపాధ్యాయిని మాడెబోయిన విజయ పద్మ కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినీ అవార్డు ప్రధానం



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,
మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి, సెప్టెంబర్ 5 ;

గత 26 సంవత్సరాలుగా జీవశాస్త్ర ఉపాధ్యాయినిగా అంకితభావంతో సేవలందిస్తున్న జడ్పీ హెచ్ ఎస్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల) వెల్దుర్తి పాఠశాల ఉపాధ్యాయిని మాడెబోయిన విజయ పద్మ కి పల్నాడు జిల్లా యంత్రాంగం ప్రతిష్టాత్మక జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డును ప్రధానం చేసింది. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లో శనివారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రభుత్వ విప్ మరియు వినుకొండ శాసనసభ్యులు జీ.వి. ఆంజనేయులు, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులకు జీవశాస్త్రాన్ని సులభంగా అర్థమయ్యేలా బోధించడంలో ఆమె చేస్తున్న విశిష్ట కృషిని ఈ సందర్భంగా అతిథులు ప్రత్యేకంగా కొనియాడారు.
అవార్డు లభించడం పట్ల విజయ పద్మ హర్షం వ్యక్తం చేస్తూ.. తనకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి ప్రధానోపాధ్యాయులు కొమ్ము కిషోర్ కి, తోటి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుమార్తెకు ఈ ఘనత లభించడం పట్ల ఆమె తల్లిదండ్రులు మాడెబోయిన గోపయ్య, వరలక్ష్మి, కుటుంబ సభ్యులు మరియు వెల్దుర్తి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు
# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం-చదువుల సత్యనారాయణ

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 5,(జనసముద్రం)

భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఎల్కతుర్తి మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఎల్కతుర్తి మండల వనరుల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఒక విద్యార్థి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత గురువుల ప్రభావం ఎంతో ఉంటుందని, విద్యాబోధనతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, దేశభక్తి వంటి మంచి లక్షణాలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.
సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన ఆధారమని, విద్యను అందించే ఉపాధ్యాయుల సేవలు సమాజానికి ఎంతో విలువైనవని ఆయన అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగానికి చేసిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఉపాధ్యాయ వృత్తికి ఆయన అందించిన గౌరవాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు.
కార్యక్రమానికి జెడ్ పి హెచ్ ఎస్ ఎల్కతుర్తి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు దుర్గాభవాని ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు.విద్యార్థుల్లో ప్రతిభను




గుర్తించి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడంలో ఉపాధ్యాయుల బాధ్యత ఎంతో గొప్పదని అన్నారు.
మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన బోధనా పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు.
తొమ్మిది మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్కతుర్తి మండలంలోని వివిధ పాఠశాలల్లో విశిష్ట సేవలు అందిస్తున్న తొమ్మిది మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు.
వారికి శాలువాలు కప్పి, మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు.సన్మానం పొందిన ఉత్తమ ఉపాధ్యాయులుగా యెర్ర తిరుపతి, ఎడ్ల చంద్ర ప్రకాశ్ రావు, ముప్పిడి రామ్‌కుమార్ రెడ్డి, అకునూరి పుష్పలత, బొమ్మరబోయిన వెంకటేశ్వర్లు, బొల్లంపెల్లిశోభారాణి, యెనుములపల్లి చంద్రశేఖర్, చాడ మనుజా దేవి, బండి సంధ్యారాణిలను అభినందించారు.
ఈసందర్భంగా సన్మానం పొందిన ఉపాధ్యాయులకు అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు,




సహచర ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.ఉత్తమ ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సన్మానించడం ద్వారా మిగతా ఉపాధ్యాయుల్లోనూ మరింత ఉత్సాహం, స్ఫూర్తి కలుగుతుందని పలువురు పేర్కొన్నారు.ఘనంగా సాగిన కార్యక్రమం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉపాధ్యాయులుతమ అనుభవాలను, విద్యార్థుల అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా పంచుకున్నారు.
కార్యక్రమంలో ఎల్కతుర్తి మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,వివిధపాఠశాలలప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.
ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలోసాగాయి.కార్యక్రమాన్నివిజయవంతం చేసిన ఉపాధ్యాయులు, సంఘాల ప్రతినిధులు, విద్యార్థులకు మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి గ్రామ కమిటీలు మరియు మండల అధ్యక్షులకు
# కార్యవర్గ సభ్యులకు ఘనంగా సన్మానం

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బాకుర్పల్లి గ్రామం లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ కుల బంధువుల సమక్షంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల అధ్యక్షులకు కార్యవర్గ సభ్యులకు మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగను ఘనంగాకుల పెద్దల సమక్షంలో సన్మానించడం జరిగింది
మమ్మల్ని సన్మానించినందుకు కుల పెద్దలకు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీకి అంబేద్కర్ సంఘం నాయకులకు ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ తరపున మండల కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నూతన మండల కమిటీ జాతి సమస్యల మీద ముందు వరుసలో ఉండి పోరాడుతామనిమనమాదిగ పల్లెలను విజయవంతం చేద్దామని తెలియజేస్తున్నాం
అట్లాగే బాక్రుపల్లె సర్పంచ్ గారిని ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ తరపున మండల కమిటీ తరపున



శాలువతో సన్మానించడం జరిగింది
మొదటిసారి ఆ గ్రామానికి సర్పంచ్ గా ఎన్నికైనందుకు ప్రజల సేవ చేసేందుకు ఆ ఊరి ప్రజల అవకాశం ఇచ్చినారు ఆ ఊరిప్రజల కొరకు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మునిగే ఎల్లం మాదిగ, ఎం ఎస్ పి మహాజన సోషలిస్ట్ పార్టీ



మండల అధ్యక్షులు,అధ్య సామ్యూల్ మాదిగ, అధికార ప్రతినిధి మొక్క కిషన్ మాదిగ,ఎంఎస్పీ అధికార ప్రతినిధి,గొట్టిముక్కల భాస్కర్ మాదిగ, ఉపాధ్యక్షులు బొడ్డు దేవయ్య మాదిగ,మరాఠీ మైసయ్య మాదిగ మునిగే దేవయ్య మాదిగప్రధాన కార్యదర్శులు,మల్యాల ప్రలాద్ మాదిగ సిరిసిల్ల దేవయ్య మాదిగ మునిగే నరసింహులు మాదిగ ప్రవీణ్ మాదిగ,మునిగే నరసయ్య మాదిగ లింగయ్య మాదిగ, కుల పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజలకు పారదర్శకమైన వేగవంతమైన సేవలందించాలి
## శాంతి భద్రతల పరిరక్షణలో కఠినంగా వ్యవహరించాలి: జిల్లా ఎస్పీ మహేష్ బి గితే.

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5

వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం రోజున ఎల్లారెడ్డిపేట సర్కిల్ కార్యాలయం మరియు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఎస్పీ గారు పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి వారు ప్రదర్శించిన ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్ను పరిశీలించి అభినందించారు.
అనంతరం స్టేషన్ మరియు సర్కిల్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు,పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించరు.ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ఆరా తీసి సర్కిల్ పరిధిలోని అధికారుల, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు.
శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో అప్రమత్తంగా ఉంటూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు.
ప్రజలకుమరింత మెరుగైన సేవలు అందించేందుకు సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి పారదర్శకమైన సేవలు అందించాలని



సూచించారు.
సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ చెల్లింపుల భద్రత, మోసగాళ్లు అనుసరిస్తున్న కొత్త పద్ధతులపై ప్రజలను చైతన్యపరిచి, అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు.
డయల్112 కు వచ్చే ప్రతి కాల్‌పై వెంటనే స్పందించి, సంఘటన స్థలానికి వేగంగా చేరుకుని బాధితులకు తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.పాత నేరస్తులపై, రౌడి షీటర్స్ పై నిరంతర నిఘా కొనసాగించాలని, వారిని ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ నేరాల నివారణకు కృషి చేయాలని సూచించారు.
ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం కలిగే




విధంగా విధులు నిర్వహించాలని, విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని సూచించారు.
రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని, ప్రమాదకర డ్రైవింగ్, మైనర్ల వాహనాల వినియోగం పై చట్టపరమైన చర్యలు కొనసాగించాలని తెలిపారు.
అనంతరం స్టేషన్ ఆవరణలో పోలీస్ అధికారులతో కలసి మొక్కలు నాటారు.
ఎస్పీ గారి వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ లు రమేష్, శ్రీకాంత్, లక్ష్మణ్ , సిబ్బంది పాల్గొన్నారు

# పోలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన క్రీడా దుస్తుల వితరణ కార్యక్రమం

జనసముద్రంన్యూస్,
పల్నాడు జిల్లా, దుర్గి మండలం, సెప్టెంబర్ 5;


మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని పోలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడా దుస్తుల వితరణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపెందించుటతో పాటు, క్రీడా ప్రతిభను ప్రోత్సాహించాలానే ఉద్దేశంతో క్రీడా దుస్తులను బూసాని నాగరాజు,




దేశం వెంకటరెడ్డి, బిట్టు అనంతరామయ్య విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని, ప్రతిభను వెలికి తీసేందుకు ఈ దుస్తులను వితరణ చేసినట్లు తెలిపారు.
సహకారం అందించిన దాతలకు పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఎం సి సభ్యులు, ప్రధానోపాధ్యాయులు ఆర్.బాబుల్లా, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం అండ

- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- ఆత్మకూరు నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 9 కోట్ల ఆర్థిక సాయం : మంత్రి
- డి సీ పల్లిలో 14 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఆనం



నెల్లూరు,సెప్టెంబర్ 5 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.

పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య భద్రతకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.
శనివారం మర్రిపాడు మండలం డి సి పల్లి లో 14మంది లబ్ధిదారులకు రూ. 9 లక్షలు విలువైన సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను మంత్రి అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఒక ఆత్మకూరు నియోజకవర్గంలోనే 964 మంది లబ్ధిదారులకు సుమారు 9 కోట్ల రూపాయలను అందించి ఆ కుటుంబాలకు తోడుగా నిలిచామని మంత్రి పేర్కొన్నారు. పేదలకు ప్రతి విషయంలోనూ మంచి చేయాలని ఆలోచనతో తమ ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి ఆనం అన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి





హనుమకొండ సెప్టెంబర్ 5 (జనసముద్రం)

వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి శనివారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్సీకి ఆలయ అధికారులు హరినాథ్, అర్చకులు ఘన స్వాగతం పలికారు.ముందుగా వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం ఆలయంలోకి ప్రవేశించి శ్రీ భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం ఆలయ మహామండపంలో ప్రధానార్చకులు శ్రీ భద్రకాళీ శేషు ఆధ్వర్యంలో అర్చకులు ఎమ్మెల్సీకి మహదాశీర్వచనం నిర్వహించారు.
అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత వివరాలు వెల్లడించారు.

# చిన్న వెంకన్న సేవలో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
సెప్టెంబరు 5 ద్వారకాతిరుమల

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బోలిశెట్టి శ్రీనివాస్ శనివారం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు .స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను ,శేష వస్త్రాన్ని సమర్పించారు. ఆలయ సూపరింటెండెంట్ జి .సుబ్రమణ్యం స్వామివారి జ్ఞాపికను అందించారు.



ఎమ్మెల్యేకు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ సూపరింటెండెంట్ జి సుబ్రహ్మణ్యం, జగదీష్

# రోడ్డు మీద గుంతలు పూడ్చండి సారూ



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, సెప్టెంబర్ 5 ;

దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామం నుండి మండల కేంద్రమైన దుర్గి కి వెళ్ళే కంచరగుంట, కోలగుట్ల గ్రామాల మధ్య ఉన్న తారు రోడ్డు మీద అక్కడక్కడ గాడ్లు పడి పాడై గోతులమయంగా ఉంది. ఈ రోడ్డు మార్గంలో నిత్యం స్కూల్ బస్ లు, ఆర్టీసీ బస్సులు, ఆటోలు తిరుగుతుంటాయి. ఇక ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు వర్ణనాతీతం. కావున అధికారులు దృష్టి పెట్టి గోతులను పూడ్చాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా గురుపూజోత్సవం

- పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యే లక్ష్యం: మంత్రి నారాయణ
- మంత్రి కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి: ఎంపీ వేమిరెడ్డి



నెల్లూరు: సెప్టెంబర్ 5, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డీఎస్ఆర్, ఆర్ఎస్ఆర్ హైస్కూళ్లలో జరిగిన కార్యక్రమాల్లో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ,ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను మంత్రి, ఎంపీ ఘనంగా సన్మానించి సత్కరించారు.మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలపై పూలవర్షం కురిపించిన విద్యార్థులు ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలల్లో కల్పిస్తున్న ఆధునిక సౌకర్యాలను పరిశీలించిన నేతలు విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం, లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ చిన్న స్థాయి నుంచి ఎదిగి ఉపాధ్యాయుడిగా సేవలందించి,రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అందరికీ ఆదర్శనీయులని అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాది సెప్టెంబర్ 5న గురుపూజోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించి ఉన్నత శిఖరాలకు చేర్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి భవిష్యత్తునే కాదు ఒక కుటుంబ భవిష్యత్తును కూడా మార్చగలడని
పేర్కొన్నారు.విద్యారంగంలో యువనేత నారా లోకేష్ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్నారని తెలిపారు. అందుకు అనుగుణంగా డీఎస్ఆర్,ఆర్ఎస్ఆర్ పాఠశాలలను అన్ని హంగులతో ఆధునీకరించామని చెప్పారు.నెల్లూరు సిటీలోని అన్ని ప్రభుత్వ హైస్కూళ్లను దశలవారీగా ఆధునీకరిస్తున్నామని వెల్లడించారు.
ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన వాతావరణం, ఆధునిక సౌకర్యాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని చదువుల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ డీఎస్ఆర్ పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. మంత్రి నారాయణ కల్పించిన సౌకర్యాలు, అవకాశాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. “బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,తీషి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో నెల్లూరు మేయర్ దేవరకొండ సుజాత, కమిషనర్ నందన్, డీఈఓ బాలాజీరావు, ఎంఈఓ తిరుపాల్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతారెడ్డి, కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు,టీడీపీ నేతలు ఆనం రంగమయూర్ రెడ్డి,అన్నంగి ప్రసాద్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

## తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు జీవితానికి దిశానిర్దేశం చేస్తారు.

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5

ఎల్లారెడ్డిపేట టీచర్స్ డె సందర్భంగా దూమల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ సందర్శన ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.
విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ, వారి లక్ష్య సాధనకు మార్గనిర్దేశం చేసి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం రోజున ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దూమల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ సందర్శించి, విద్యార్థులవిద్యాభ్యాసం,వారుసాధించాలనుకుంటున్న లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి అడిగి తెలుసుకున్నారు.
మనకు జన్మనిచ్చేది తల్లిదండ్రులైతే..
మన జీవితానికి జ్ఞానాన్ని, మార్గదర్శకత్వాన్ని అందించేది ఉపాధ్యాయులని తెలిపారు.
ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని,విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ, వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదని జిల్లా ఎస్పీ గారు అన్నారు





నేను ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా ఈ స్థాయిలో ఉన్నానంటే, నాకు విద్యాబుద్ధులు నేర్పి, మంచి మార్గాన్ని చూపించిన నా గురువుల పాత్ర ఎంతో ఉందని ఎస్పీ గారు తన గురువులను ఈ సందర్భంగా ఆత్మీయంగా గుర్తు చేసుకున్నారు
గురువులు విద్యార్థులకు మార్గం చూపించే దిక్సూచి వంటివారాని,విద్యార్థులు గురువులు చూపిన మార్గంలో క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించగలరన్నారు.
విద్యార్థుల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని,సేవలను కొనుయాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి వారిని ఘనంగా సన్మానించారు.
కష్టపడితే ఏదైనా సాధించవచ్చని అందరూ తమ లక్ష్యాలనుచేరుకునితల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు.విద్యార్థి దశలో సోషల్ మీడియా, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
ఎస్పీ గారి వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ లు పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

# రాచపల్లి జడ్పీహెచ్ఎస్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 5:

ఒంటిమిట్ట మండలం రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతరత్న, మాజీ రాష్ట్రపతి, ఆదర్శ ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 138వ జయంతి వేడుకలు మరియు ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.
ఉదయం పాఠశాల ప్రార్థన అనంతరం ప్రధానోపాధ్యాయులు లెక్కల జమాల్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు రాజారెడ్డి , సువర్ణ కుమారి, కవిత, కృష్ణకుమారి, మహబూబ్ ఖాన్ నరసింహమూర్తి , సురేష్ కుమార్, హిమబిందు, గంగాదేవి, మస్తాన్ రెడ్డి, వరలక్ష్మి , రహమ తునిషా తదితరులు డా. రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు తమ గురువులకు పాదాభివందనం చేసి, పుష్పగుచ్ఛాలు, పెన్నులు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లెక్కల జమాల్ రెడ్డి మాట్లాడుతూ..
“మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అన్నారు. తల్లిదండ్రుల తర్వాత అంతటి గౌరవం ఉపాధ్యాయునికే దక్కుతుంది. ఒక మంచి ఉపాధ్యాయుడు లక్ష మంది విద్యార్థుల జీవితాలను మార్చగలడని, నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులనీ అన్నారు.
ఫిజిక్స్ ఉపాధ్యాయుడు రాజారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, నైతిక విలువలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి అని అన్నారు. మన పాఠశాల నుండి ఎంతో మంది ఉన్నత స్థాయికి వెళ్లడం గర్వకారణం“ అని అన్నారు.
సోషల్ ఉపాధ్యాయులు సువర్ణ కుమారి మాట్లాడుతూ డా. రాధాకృష్ణన్ జీవిత చరిత్రను, ఆయన విద్యారంగానికి చేసిన సేవలను వివరించారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 లో ఉపాధ్యాయుల పాత్ర మరింత కీలకమని తెలిపారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు:**

విద్యార్థులు గురువుల గొప్పతనాన్ని తెలిపే ప్రసంగాలు, పద్యాలు, పాటలు, నృత్యాలతో అందరినీ అలరించారు.
10వ తరగతి విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, తమను తీర్చిదిద్దుతున్న గురువులకు రుణపడి ఉంటామని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.
ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్, సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. చివరగా జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.

# రాజకీయ నిరుద్యోగులు అంటే ప్రతిపక్ష రాజకీయ పార్టీలు మాత్రమే, ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులు కాదు: రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్

- ఎంపీ లావు వ్యాఖ్యలను వక్రీకరించి ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడటం తగదు

జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 05

మాచర్ల నియోజకవర్గం టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కందుల విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్ మాట్లాడుతూ.. చిలకలూరిపేట రూరల్ మండలం వేలూరు గ్రామానికి చెందిన దళితులు ఆటోలో ప్రయాణిస్తుండగా బస్సు ఢీకొన్న ఘటనలో ఎనిమిది మంది మృతి చెందారని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఘటనాస్థలికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించారని, మరుసటి రోజు ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ కూడా బాధిత కుటుంబాలను పరామర్శించి అండగా నిలిచారని చెప్పారు.
ఈ ఘటనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం వెంటనే స్పందించి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించిందని తెలిపారు. ప్రభుత్వ ప్రకటనలో కూడా ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేతలు, ప్రజాప్రతినిధుల కృషి ప్రస్తావనకు వచ్చిందని చెప్పారు.
బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చేసిన వ్యాఖ్యలు ప్రతిపక్ష రాజకీయ పార్టీలను ఉద్దేశించినవేనని, వాటిని ఎమ్మార్పీఎస్ ఉద్యమం లేదా ఆ సంస్థ నాయకులను ఉద్దేశించినవిగా భావించాల్సిన అవసరం లేదని సాతులూరి కుమార్ తెలిపారు. వ్యాఖ్యలను పూర్తి సందర్భంలో అర్థం చేసుకోవాలని కోరారు.



ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ 32 ఏళ్లుగా చేస్తున్న ఉద్యమానికి గౌరవం ఉందని, ఆ ఉద్యమం దళిత సామాజిక చైతన్యంలో ముఖ్యమైన పాత్ర పోషించిందని పేర్కొన్నారు. అదే సమయంలో ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తీసుకున్న చర్యలను కూడా గుర్తించాలని అన్నారు.
ఎస్సీ విద్యార్థులకు కార్పొరేట్, ఇంజనీరింగ్ విద్యా అవకాశాలు కల్పించడం, దళిత యువత వ్యాపార రంగంలో ఎదగడానికి ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలకు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. మందకృష్ణ మాదిగ నేతృత్వంలోని ఉద్యమం దళితుల హక్కులు, ఆత్మగౌరవం కోసం పనిచేస్తుంటే, ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా దళితుల విద్య, ఆర్థిక అభివృద్ధికి అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.
టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి బుల్లెద్దుల ప్రకాష్ బాబు మాట్లాడుతూ.. పల్నాడు జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. దళితుల అభివృద్ధి కోసం పనిచేస్తున్న ప్రజాప్రతినిధుల కృషిని కూడా సానుకూలంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు.
పల్నాడు జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మాచర్ల వాసు మాట్లాడుతూ.. తాను గతంలో ఎమ్మార్పీఎస్‌లో కార్యకర్తగా పనిచేశానని, ఆ ఉద్యమం పట్ల గౌరవం ఉందన్నారు.
ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుచేసిన వ్యాఖ్యలను సందర్భానుసారంగా అర్థం చేసుకోవాలని,
భిన్నాభిప్రాయాలు ఉంటే పరస్పర చర్చ, అవగాహనతో పరిష్కరించుకోవాలని కోరారు.
దళిత విద్యార్థుల విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, సామాజిక ఉద్యమాలు కలిసి పనిచేయాలని, వ్యక్తిగత అభిప్రాయాల కంటే దళిత సమాజ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని మాచర్ల వాసు కోరారు.
ఈ సమావేశంలో మాచర్ల నియోజకవర్గం టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కందుల విజయ్, పల్నాడు జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి ఆదిరాల ప్రసాద్‌తో పాటు ఖమ్మంపాటి బాబు, దొడ్డ చందు, పాలెపోగు ముత్తయ్య, కడియం కిషోర్, కేతిపల్లి రాములు, బుల్లెద్దుల లోకేష్, కుక్కమూడి సాగర్, ఎలకపాటి చినబాబు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఇ -ప్యాక్ కంపెనీ సమీపంలో డ్రైవర్ తలపై దూసుకెళ్లిన లారీ

నెల్లూరు, సెప్టెంబర్ 5, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

తడ మండల పరిధిలోని ఇ - ప్యాక్ కంపెనీ సమీపంలో తరచూ ప్రమాదాలు సంభవించి ప్రాణ నష్టం జరుగుతుంది. ఈ క్రమంలోనే శనివారం ఘోర ప్రమాదం సంభవించింది. ఓ లారీ డ్రైవర్ ఆగి ఉన్న మరో లారీ కింద నిద్రిస్తుండగా ఆ లారీ డ్రైవర్ స్టార్ట్ చేసి తీసుకువెళ్లే సమయంలో క్రింది నిద్రిస్తున్న లారీ డ్రైవర్ తలపై ఎక్కి వెళ్లడంతో డ్రైవర్ రాజీవ్ గాంధీ అక్కడే మృతి చెందాడు. ఆ కంపెనీ దగ్గర రోడ్డుకు ఇరువైపులా భారీ వాహనాలు పార్కింగ్ చేయడంతో గతంలో కూడా ప్రమాదాలు జరిగాయని స్థానికులు అంటున్నారు. కనీసం స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడం ప్రమాదాలకు కారణాలుగా ఉన్నట్లు స్థానికులు అంటున్నారు. తడ మండల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సులూరుపేట సి హెచ్ సి కి తరలించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చేపట్టాలని కూడా స్థానికులు, వాహనదారులు అంటున్నారు.



ఆదివారం ,సెప్టెంబర్,06,2026

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# కొయ్యూరు మండలంలో గ్యాస్ గోడౌన్ ఏర్పాటు చేయాలి

## ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు చేపట్టాలి: ఎం.వి.వి. ప్రసాద్



జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది సెప్టెంబర్ 5

అల్లూరి జిల్లా పాడేరు కొయ్యూరు మండలంలోని 33 పంచాయతీల ప్రజలు గ్యాస్ కొరత కారణంగా కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ తెలిపారు.

ప్రస్తుతం కొయ్యూరు మండలానికి చింతపల్లి నుంచి గ్యాస్ సరఫరా జరుగుతున్న నేపథ్యంలో, రవాణా పరంగా ఎదురవుతున్నఇబ్బందుల కారణంగా వినియోగదారులకు సకాలంలో గ్యాస్ అందడం లేదని ఆయన పేర్కొన్నారు. దీంతో మండలంలోని ప్రజలు గ్యాస్ కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఈ సమస్యను పరిష్కరించేందుకు శనివారం మండల ప్రజల తరఫున ప్రస్తుత జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ గారిని కలిసి, కొయ్యూరు మండల కేంద్రంలోనే గ్యాస్ గోడౌన్ ఏర్పాటు చేయాలని కోరినట్లు ఎం.వి.వి. ప్రసాద్ తెలిపారు.

ప్రజల సమస్యపై కిడారి శ్రావణ్ కుమార్ సానుకూలంగా స్పందించి, వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి కొయ్యూరు మండల కేంద్రంలో గ్యాస్ గోడౌన్ ఏర్పాటు చేసే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

కొయ్యూరు మండలంలోని 33 పంచాయతీల ప్రజలకు గ్యాస్ సరఫరా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా గ్యాస్ గోడౌన్ ఏర్పాటు ప్రక్రియను త్వరితగతిన ముందుకు తీసుకెళ్లాలని ఎం.వి.వి. ప్రసాద్ కోరారు. .

# ద్వారకా తిరుమలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..

## ఉత్సాహంగా ఉట్ల పండగ





జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా

సెప్టెంబర్ 5 ద్వారకాతిరుమల

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా శనివారం శ్రీవారి పాదుకా మండపం వద్ద ప్రత్యేకంగా ఉట్ల పండగను నిర్వహించారు.స్థానిక యాదవ యువకులు అత్యుత్సాహంతో, భక్తిశ్రద్ధలతో ఈ వేడుకల్లో పాల్గొని సంప్రదాయబద్ధంగా ఉట్టిని కొట్టారు. గోకుల కృష్ణుడి లీలలను తలపించేలా సాగిన ఈ కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ ఉత్సవంలో ఉట్టి కొట్టిన యువకులను ఆలయ ఈవో వి. త్రినాథరావు ఘనంగా సన్మానించి అభినందించారు. ఉట్టి కొట్టే వేడుక అనంతరం స్వామివారి ఉత్సవమూర్తిని క్షేత్ర పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు.

ఈ గ్రామోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తరించారు. అలాగే, శ్రీవారి గోశాల, ఆలయ పరిసర ప్రాంతాలతో పాటు క్షేత్రంలోని మరికొన్ని చోట్ల కూడా ప్రత్యేకంగా ఉట్లను ఏర్పాటు చేసి శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

ఈ వేడుకలతోద్వారకాతిరుమలపురవీధులు గోవిందనామ స్మరణతో మార్మోగాయి.

# అమరావతి ఛాంపియన్‌షిప్-2026లో అల్లూరి జిల్లా క్రీడాకారుల ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు సత్కారం :జిల్లా కలెక్టర్ నిషాంతి.





జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది సెప్టెంబర్ : 05,

అల్లూరి జిల్లా పాడేరు అమరావతి ఛాంపియన్‌షిప్ -2026 రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో అల్లూరి సీతారామరాజు జిల్లా క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొత్తం 9 పతకాలు సాధించారు. ఇందులో 4 బంగారు పతకాలు, 5 రజత పతకాలు లభించాయి.

పతకాలు సాధించిన క్రీడాకారు విద్యార్థులకు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా సత్కరించిన జిల్లా కలెక్టర్ నిషాంతి. టి, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కు ఇన్ని పధకాలు తెచ్చినందుకు గర్వంగా ఉందని కొనియాడారు. జిల్లా లో బంగారు పతకాలు (4) వంతల లలిత్ సాయి తేజ: ఆర్చరీ అండర్-17 ఇండియన్ రౌండ్ వ్యక్తిగత విభాగంలో, చిట్టపులి మోహిత్ సాయి ఆర్చరీ అండర్-23 ఇండియన్ రౌండ్ టీమ్ విభాగంలో, సోడి దేశయ్య ఆర్చరీ అండర్-23 ఇండియన్ రౌండ్ టీమ్ విభాగంలో, గెమ్మెలి గిరిబాబు ఆర్చరీ అండర్-23 ఇండియన్ రౌండ్ టీమ్ విభాగంలో రజత పతకాలు(5),చిట్టపులిమోహిత్‌సాయి ఆర్చరీ అండర్-23 ఇండియన్ రౌండ్ వ్యక్తిగత విభాగంలో, వంతల లలిత్ సాయితేజ ఆర్చరీ అండర్-17 ఇండియన్ రౌండ్ టీమ్ విభాగంలో, కారం సంపత్ కుమార్ దొర ఆర్చరీ అండర్-17 ఇండియన్ రౌండ్ టీమ్ విభాగంలో, సోడి రామ్ చైతన్య ఆర్చరీ అండర్-17 ఇండియన్ రౌండ్ టీమ్ విభాగంలో, పారకోటి రాజశేఖర్ రెడ్డి అథ్లెటిక్స్ అండర్-23 షాట్‌పుట్ వ్యక్తిగత విభాగంలో ను పథకం సాధించారు.

ఈ సందర్భంగా విజేతలైన క్రీడాకారులను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ శ్రీమతి నిషాంతి. టి., ఐఏఎస్ వారు అభినందించారు. క్రీడాకారులలో మరింత మెరుగైన ఫలితాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని, అలాగే చదువులో కూడా ఉత్తమ ప్రతిభ అన్నిటిలోనూ ప్రథమ స్థానంలో ఉండేలా చూసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ,ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఏ. జగన్మోహన్ రావు, జిల్లా విద్యాశాఖాధికారి భానుమూర్తి రాజు, సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ స్వామి నాయుడు, ఆర్చరీ కోచ్‌లు సూరిబాబు, సుధాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 88వ వార్డు జివియంసి విస్తృత కార్మికుల సమావేశము



జనసముద్రం న్యూస్, నరవ,సెప్టెంబర్6

నరవ 88 వ వార్డు పారిశుద్ధ్యం కార్మికుల విస్తృత సమావేశం జరిగింది. గొలగాని అప్పారావు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు నేత మాట్లాడుతూ, 2022సం నుండి అప్కాస్ వర్కర్స్ కు ప్రతినెల మిస్సింగ్ జీతం ప్రాబ్లం కుదుట పడటం లేదు సరిచేసి వెంటనే మిస్సింగ్ జీతాలు చెల్లించాలన్నారు. అలాగే డైలీ వేజ్ కార్మికులకు 11 నెలలు బకాయి జీవితం చెల్లించలేదన్నారు

ఈఎస్ఐ కార్డులు కొంతమందికి రాలేదన్నారు.

నేటి వరకు రిటైర్మెంట్ & డెత్ 110 పోస్టు మిగిలి ఉన్నవి వెంటనే భర్తీ చేయాలన్నారు. సేఫ్టీ కిడ్స్ లై బాయ్ సబ్బులు, కొబ్బరి నూనె డబ్బాలు పంపిణీ చేశారు మిగిలి ఉన్న సేఫ్టీ పరికరాలు, యాప్రాన్స్ రైన్ కోట్లు, మాస్కులు, గ్లౌజులు, సరిపడ ఇవ్వాలని డిమాండ్స్ చేశారు. ఈ సమావేశంలో వార్డు కమిటీ సభ్యులు, వంగలపూడి ఆదిబాబు, సంతోషి, రాములమ్మ, కన్నారావు, గోపి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు

# సోమశిల హైలెవల్ కెనాల్‌ను పూర్తి చేసి తీరుతాం.

- మర్రిపాడు మండలానికి నీళ్లు తీసుకొస్తాం
- మర్రిపాడు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- డిసిపల్లిలో పండగ వాతావరణంలో శ్రీ కోదండ రామస్వామి ఆలయం పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి ఆనం
- రాష్ట్రవ్యాప్తంగా సుమారు 800 ఆలయాల అభివృద్ధికి రూ.1,100 కోట్లతో ప్రణాళిక
- మర్రిపాడు మండలంలోని ఆలయాల అభివృద్ధికి ఇప్పటికే రూ.8.12 కోట్లకు పైగా నిధులు.



నెల్లూరు, సెప్టెంబర్ 5: జనసముద్రం జిల్లా ప్రతినిధి.

సోమశిల హైలెవల్ కెనాల్‌ను పూర్తి చేసి మర్రిపాడు మండలానికి సాగునీరు అందించడమే తమ లక్ష్యమని, మర్రిపాడు ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం మర్రిపాడు మండలం డీసీపల్లిలో శ్రీ కోదండరామస్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.కోటి దేవాదాయ శాఖ నిధులతో మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని పురాతన, గ్రామీణ దేవాలయాలను పునర్నిర్మించి ఆధ్యాత్మిక అభివృద్ధికి బాటలు వేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

**మర్రిపాడుకు సాగునీరు అందించడమే లక్ష్యం**

సోమశిల హైలెవల్ కెనాల్ ద్వారా మర్రిపాడు మండలానికి నీరు అందించే విషయంలో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని మంత్రి అన్నారు. కనాల్‌కు సంబంధించిన పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

తాను మంత్రిగా ఉన్న సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని ఒప్పించి సోమశిల హైలెవల్ కెనాల్ ప్రాజెక్టును ప్రారంభించి, శంకుస్థాపన చేసి టెండర్లు పిలిచామని మంత్రి తెలిపారు. మొదటి విడతలో కాల్వల పనులు దాదాపు 68 శాతం మేర పూర్తయ్యాయని చెప్పారు.

అయితే గత ప్రభుత్వ హయాంలో మిగిలిన 32 శాతం పనులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఈ పెండింగ్ పనులను పూర్తి చేయడం ద్వారా ప్రాజెక్టు ప్రయోజనాలను రైతులకు, గ్రామీణ ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.

మిగిలిన 32 శాతం పనులు పూర్తయితే పొంగూరు, ఇస్కపల్లి, పెగళ్లపాడు ప్రాంతాల్లోని చెరువులు, వాగులు నీటితో నిండుతాయని తెలిపారు. తద్వారా చుట్టుపక్కల అనేక గ్రామాలకు తాగునీరు, సాగునీరు అందే అవకాశం ఉంటుందని చెప్పారు. సోమశిల హైలెవల్ కెనాల్ పనులను ఖచ్చితంగా పూర్తి చేసి తీరుతామని మంత్రి పునరుద్ఘాటించారు. కోనసముద్రం రైతులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యపై కూడా మంత్రి స్పందించారు. సోమశిల నార్త్ కెనాల్‌లోని స్లూయిజ్‌ను పూర్తిస్థాయిలో పునర్నిర్మించడంతో పాటు సుమారు 300 మీటర్ల మేర కాలువ పనులు చేపట్టి నీరు సక్రమంగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఇప్పటికే పలు ప్రాంతాలకు నీరు చేరుతోందని, భవిష్యత్‌లో మరిన్ని ప్రాంతాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. మర్రిపాడు, ఉదయగిరి తదితర ప్రాంతాలకు నీరు అందించే విషయంలో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తోందని చెప్పారు.

మర్రిపాడు మండలంలో దేవాలయాల అభివృద్ధికి రూ. 8.12 కోట్లకు పైగా నిధులు

దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మర్రిపాడు మండలంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చామని ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.

మర్రిపాడు మండలంలో సుమారు 15 దేవాలయాల పునర్నిర్మాణానికి రూ. 75 లక్షలు, 11 శ్రీవాణి ఆలయాలకు రూ. 4 కోట్లు, మరో మూడు ఆలయాలకు రూ. 3.35 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. మొత్తంగా మర్రిపాడు మండలంలో దేవాలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులకు రూ. 8.12 కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో నిత్య ధూపదీప నైవేద్యాలకు ఇబ్బందులు లేకుండా మర్రిపాడు మండలంలోని 21 దేవాలయాలకు నెలకు రూ. 10 వేల చొప్పున నిధులు అందిస్తున్నామని, ఇందుకోసం నెలకు రూ. 2.10 లక్షలు, ఏడాదికి రూ. 25 లక్షలకు పైగా ఖర్చు చేస్తున్నామని వివరించారు.

రాష్ట్రవ్యాప్తంగా 800 దేవాలయాల పునర్నిర్మాణానికి ప్రణాళిక

రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. సుమారు 800 దేవాలయాలను రెండేళ్లలో పునర్నిర్మించేందుకు దాదాపు రూ. 1,100 కోట్ల అంచనా వ్యయంతో ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు.

పేద, మధ్యతరగతి ప్రజలు కూడా తమ గ్రామాల్లోనే ఆధ్యాత్మిక కార్యక్రమాలను సులభంగా నిర్వహించుకునేలా దేవాలయాల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. దేవాలయాల పునర్నిర్మాణం కేవలం భవనాల నిర్మాణం కాదని.. గ్రామాల్లో ఆధ్యాత్మిక, సామాజిక ఐక్యతను పెంపొందించే కార్యక్రమమని పేర్కొన్నారు.

మర్రిపాడు మండల అభివృద్ధి, సాగునీటి సమస్యల పరిష్కారం, దేవాలయాల పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఒక గొప్ప బాధ్యత : కలెక్టర్ హిమాన్షు శుక్ల

- కలెక్టరేట్లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు
- భావితరాల భవిష్యత్తుకు మార్గదర్శకులు ఉపాధ్యాయులే :
- ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ
- జిల్లావ్యాప్తంగా 58 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం







నెల్లూరు, సెప్టెంబర్ 5 : జన సముద్రం జిల్లా ప్రతినిధి.

కలెక్టరేట్‌లో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో శనివారం ఉదయం తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యావేత్త, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు.

ఉపాధ్యాయ వృత్తి ఒక గొప్ప బాధ్యత :
కలెక్టర్ హిమాన్షు శుక్ల

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవంసందర్భంగా జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దేశ భవిష్యత్తును నిర్మించే ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపే రోజుగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని, విద్యారంగానికి ఆయన అందించిన సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి జీవితాన్ని మాత్రమే మార్చడు, ఒక కుటుంబం, ఒక సమాజం, చివరకు ఒక దేశ భవిష్యత్తును మార్చగలడు,అని కలెక్టర్ అన్నారు. ఉపాధ్యాయ వృత్తి సాధారణ ఉద్యోగం కాదని, అది గొప్ప బాధ్యతతో కూడుకున్న సేవ అని పేర్కొన్నారు.

ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను బోధించడంతో పాటు విద్యార్థులకు ఎలా ఆలోచించాలి, ఎలా ప్రవర్తించాలి, మంచి మనిషిగా ఎలా ఎదగాలి అనే విషయాలను కూడా నేర్పుతారని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి వైద్యులు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, అధికారులు,ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతారని, వారి వ్యక్తిత్వ వికాసంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు, మెరుగైన భవిష్యత్తు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. వాటి ఫలితాలు విద్యార్థులకు చేరేలా ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని కోరారు.

ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహించే ఉపాధ్యాయుడు ఆ విద్యార్థి జీవితానికి మలుపు తిప్పగలడని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ విద్య, సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆలోచనలను విద్యలో భాగం చేయాలని సూచించారు. అయితే టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడి స్థానాన్ని భర్తీ చేయలేదని స్పష్టం చేశారు.

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం :
ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ గురువుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు తమ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతోందన్నారు. రాష్ట్ర విద్యా వ్యవస్థను దేశంలోనే నంబర్ వన్‌గా మార్చేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.

విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలనే సంకల్పంతో నూతన సంస్కరణల దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. జాతి భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుందని, ఆ భవిష్యత్తుకు మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. రాష్ట్రంలో అక్షరాస్యత శాతం 72 నుంచి 82 శాతానికి పెరిగిందని, ప్రభుత్వ విధానాల వల్ల విద్యా రంగంలో సానుకూల మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు.

గతంతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో లక్షా ఆరు వేల మంది విద్యార్థుల సంఖ్య పెరగడం, కొన్ని పాఠశాలల్లో "నో అడ్మిషన్స్" బోర్డులు పెట్టే పరిస్థితి రావడం గర్వకారణమన్నారు.

ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఉత్తమ ఫలితాలు సాధించడం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

విలువలతో కూడిన విద్యను అందించాలి : ఆనం అరుణమ్మ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గురువులకు సముచితమైన, అత్యున్నత స్థానం ఉందన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు విలువలతో కూడిన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఒక విద్యార్థిని గొప్ప వ్యక్తిగా, సమాజానికి ఉపయోగపడే శక్తిగా తీర్చిదిద్దే సామర్థ్యం గురువులకు ఉందని తెలిపారు.

విద్యార్థులు గురువులు చూపిన బాటలో క్రమశిక్షణతో నడుస్తూ విద్యలో రాణించడంతో పాటు సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు.

58 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన 20 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు, 20 మంది స్కూల్ అసిస్టెంట్లు, 18 మంది ప్రధానోపాధ్యాయులు.. మొత్తం 58 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రజాప్రతినిధులు, అధికారులు అందజేసి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను ప్రత్యేకంగా అభినందించారు. వారి అంకితభావం, నిబద్ధత, నిరంతర కృషి ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఆర్. బాలాజీరావు, సమగ్ర శిక్ష ఏపీసీ వెంకటసుబ్బయ్య, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల జిల్లా గ్రామీణ విలేఖరుల పునశ్చరణ తరగతుల తొలి రోజు స్థానిక జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో మూడు అంశాలపై పునశ్చరణ తరగతులు

**నెల్లూరు, సెప్టెంబర్ 5, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

డెస్కతో సమన్వయం ఎలా అనే అంశంపై ఆంధ్ర జ్యోతి ఎడిషన్ ఇన్చార్జ్ శ్రీ జి. రామకృష్ణ ప్రసంగిస్తూ డెస్క, నెట్ వర్క్ మధ్య సమన్వయం సమపాళ్లలో వుండాలని సూచించారు. సంఘటన స్థలాన్ని సందర్శించి సమాచారం సేకరించిన తర్వాత మాత్రమే డెస్క్ ను సంప్రదించాలని ఆయన తెలిపారు. సబ్ ఎడిటర్ ఆ రోజు షెడ్యూలుకు రూపొందించు కోవడం లో సహకరించాలని కోరారు. పంపిన వార్తకు సంబంధించిన వివరాలు కోరినపుడు విలేఖరులు తగు సమాచారం డెస్క్ ప్రతినిధులకు ఇవ్వాలని సూచించారు.

పెద్ద సంఘటనలు జరిగినప్పుడు సమిష్టిగా పని చేస్తేనే మెరుగైన కవరేజ్ ఇవ్వగలమని ఆయన అన్నారు.



క్రైమ్ రిపోర్టింగ్ అంశం పై ఆంధ్ర జ్యోతి డిప్యూటీ చీఫ్ రిపోర్టర్ స్టేట్ బ్యూరో శ్రీ శ్రీశైలం రమేష్ ప్రసంగించారు. ఫిర్యాదు దారుతో మాట్లాడడం క్రైమ్ రిపోర్టింగ్ లో కీలకమని ఆయన పేర్కొన్నారు. క్రైమ్ రిపోర్టింగ్ కు ముందు ఫిర్యాదు కు, పోలీసుల ఎఫ్.ఐ.ఆర్ రిపోర్టు నమోదు ఒకేలా వున్నదీ లేనిదీ నిర్ధారించుకోవాలన్నారు. ఫిర్యాదు దారుడితో మాట్లాడి నిజాలు నిర్ధారించుకోవాలన్నారు. వివిధ సోర్సులు యేర్పాటు చేసుకుని వార్తలు విలేఖరులే సమకూర్చుకోవాలన్నారు. న్యాయస్థానాలు శిక్ష నిర్ధారించే వరకూ ముద్దాయి అనే సంబధననే రాయాలన్నారు.

"ఫ్యాక్ట్ చెక్" అంశంపై హాన్స్ ఇండియా స్పెషల్ కరస్పాండెంట్ శ్రీ సురేష్ నందం ప్రసంగించారు. గూగుల్ లో ఫ్యాక్ట్ చెక్ టూల్స్ ను డౌన్లోడ్ చేసుకుని ప్రతి ఫోటో ను, సమాచారాన్ని సరిచూసుకోవాలని ఆయన సూచించారు. డిజిటల్ మీడియా ప్రభావం పెరిగి, ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం జరుగుతుందన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,సెప్టెంబరు 5 :**

ఒంటిమిట్ట మండలం రాచపల్లి, మండపంపల్లి, చింతరాసుపల్లె, ఒంటిమిట్ట, కొత్త మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో భారతరత్న, మాజీ రాష్ట్రపతి, ఆదర్శ ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రార్థన అనంతరం రాచపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లెక్కల జమాల్‌రెడ్డి, మండపంపల్లి ప్రధానోపాధ్యాయుడు ఐజయ్య, ఒంటిమిట్ట ప్రధానోపాధ్యాయుడు రవీంద్రకుమార్,చింతరాజుపల్లెప్రధానోపాధ్యాయురాలు పి మేరీ మాధవరం ప్రధానోపాధ్యాయుడు తదితరులు డాక్టర్ రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులు తమ గురువులకు పాదాభివందనం చేసి పుష్పగుచ్ఛాలు, కలాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

**ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ**

'మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ" అనే సూక్తిని గుర్తుచేశారు. తల్లిదండ్రుల తర్వాత సమాజంలో ఉపాధ్యాయునికే అత్యున్నత గౌరవం లభిస్తుందని, ఒక మంచి ఉపాధ్యాయుడు ఎంతోమంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దగలడని పేర్కొన్నారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తమ పాఠశాల నుంచి పలువురు విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడం గర్వకారణమన్నారు. డాక్టర్ రాధాకృష్ణన్ జీవిత విశేషాలు, విద్యారంగానికి ఆయన చేసిన సేవలను వివరించారు. జాతీయ విద్యా విధానం2020 అమలులో ఉపాధ్యాయుల పాత్ర మరింత కీలకమని పేర్కొన్నారు.

విద్యార్థులు గురువుల గొప్పతనాన్ని చాటుతూ ప్రసంగాలు,పద్యాలు,పాటలు,నృత్యాలతోఅలరించారు. పదో తరగతి విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్, సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.జాతీయగీతంతో వేడుకలు ముగిశాయి.

# మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 5**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ, విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమనితెలిపారు.

ఉపాధ్యాయులను గౌరవించడం ప్రతి విద్యార్థి



బాధ్యత అని అన్నారు.వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై. వెంకటలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థులకు మంచి విద్యతో పాటు మంచి విలువలను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థినులు ఉపాధ్యాయులకు ఉపాధ్యాయదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే విద్యార్థినులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధను ఘనంగా సన్మానించి, తమ గౌరవాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా టీడీపీ రాజంపేట అధికార ప్రతినిధి రౌతు రమ్య శంకర్ రాయల్ జన్మదిన వేడుకలు

## ముఖ్య అతిధిగా యనమల మదన్మోహన్

**లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5**

తెలుగుదేశం పార్టీ రాజంపేట అధికార ప్రతినిధి రౌతు రమ్య శంకర్ రాయల్ జన్మదిన వేడుకలు శుక్రవారం రాత్రి 9 గంటలకు అనంతపురం గొల్లపల్లి శ్రీనివాసులు రీస్టాట్ నందు ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా లక్కిరెడ్డిపల్లి మండలం తెలుగుదేశం అధ్యక్షుడు యనమల మదన్మోహన్ హాజరై రమ్య శంకర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశాడు లక్కిడి పల్లి మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు రమ్య శంకర్ శ్రేయోభిలాషులు అందరూ రమ్య శంకర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి పుట్టినరోజులు



వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజా సేవలో ఇంకా ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఉన్నత పదవులు చేపట్టాలని పలువురు ఆకాంక్షించారు



ఈ కార్యక్రమంలో రమ్య రాయల్ బంధువులు శ్రేయోభిలాషులు స్నేహితులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభం

- తొందూరు మత్స్యపురి ప్రధాన రహదారి పక్కనే విరిగిన కరెంటు స్తంభం
- పటించుకోని సంబంధిత అధికారులు

**మొగల్తూరు సెప్టెంబర్ 05**
**జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**

తొందూరు మత్స్యపురి ప్రధాన రహదారి పక్కన ఉన్న విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. స్తంభం మధ్య భాగంలో పూర్తిగా విరిగిపోయి ఉండటంతో ఎప్పుడు కూలిపోతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి పక్కనే ఈ స్తంభం ఉండటంతో నిత్యం రాకపోకలు సాగించే



వాహనదారులు, పాదచారులకు ప్రమాదం పొంచి ఉంది. అధికారులపర్యవేక్షణ కరువు ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాన్ని అధికారులు ఇప్పటివరకు పట్టించుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే



క్షేత్రస్థాయిలో పరిశీలించి, స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ప్రమాదం జరిగిన తర్వాత స్పందించకుండా.. ముందుగానే అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# నక్కావారి పాలెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు









- ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు
- ప్రభుత్వ పాఠశాలలోను స్పోర్ట్స్ డ్రెస్
- ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్ ను అభినందించిన ఎంఈఓ

**మొగల్తూరు సెప్టెంబర్ 5 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు మండల పరిధిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నక్కావారి పాలెం పాఠశాల నందు ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా ఈ కార్యక్రమాన్ని పాత స్కూల్ ని రీమోడల్ చేసిన తర్వాత మండల విద్యాశాఖ అధికారి జి సాయిరాం ప్రారంభించారు.

దాతల సహకారంతో నిర్మించిన ప్రస్తుత పాఠశాల చాలా బాగుందని ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ సూర్య ప్రకాష్ ను అభినందించారు. ప్రతి పాఠశాల స్వాలంబన సాధిస్తే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. అనంతరం నక్కా సుశీల సౌజన్యంతో విద్యార్థిని విద్యార్థులకు సుమారు పదివేల రూపాయలు విలువచేసే స్పోర్ట్స్ టీషర్టులను ఆయన చేతుల మీదుగా అందజేయబడింది. అనంతరం ఉపాధ్యాయులను గ్రామ పెద్దలను మరియు మండల విద్యాశాఖ అధికారి వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ జి సువార్త, సహ ఉపాధ్యాయులు జి రాజు, కొండ ఆదాము, కొండా సుభాకర్, మొగల్తూరు క్లస్టర్ సిఆర్ఎంటి ఎల్ ఆనంద్ ఎస్ఎంసి సభ్యులు, గ్రామస్తులు గుడాల సుబ్రహ్మణ్యం మరియు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవంలికొయ్యూరు లో

## ఏడుగురు ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 5**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండల కేంద్రంలో ఉపాధ్యాయదినోత్సవవేడుకలనుమండల ఉపాధ్యాయులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు విశిష్ట సేవలందిస్తున్న ఏడుగురు ఉపాధ్యాయులను మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా గంగవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన సాగిన కృష్ణకుమారి, రావణాపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన పలాస ఈశ్వరమ్మ, ముకుడుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన జి. రాజశేఖర్, బట్టపనుకుల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన గొడ్డేటి దాలమ్మ, నెల్లిపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన మజ్జి సత్యవతి, ముళ్లమెట్ట గిరిజన సంక్షేమ పాఠశాలకు చెందిన గంపా సింహాచలం, మండపల్లి గిరిజన సంక్షేమ పాఠశాలకు చెందిన కె. మంగలను ఎంపిక చేశారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడం మాత్రమే కాకుండా, వారిలో క్రమశిక్షణ, విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేయడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో ప్రతికూల పరిస్థితులను అధిగమిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్న ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా



ఎంపికైన ఏడుగురిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ అవార్డులు ఉపాధ్యాయుల కృషికి గుర్తింపుగా నిలవడమే కాకుండా, మరింత అంకితభావం తోపనిచేసేందుకుస్ఫూర్తినిస్తాయని,ఉపాధ్యాయుడి గొప్పతనం అతను బోధించిన పాఠాల్లో కాదు.. అతని చేతుల్లో రూపుదిద్దుకున్న విద్యార్థుల భవిష్యత్తులో ఉంటుందని సందేశంతో ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.

కొయ్యూరు మండల విద్యా కుటుంబానికి గర్వకారణంగా నిలిచిన ఏడుగురు ఉత్తమ ఉపాధ్యాయులకు పలువురు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జీసీసీ మాజీ అధ్యక్షులు ఎంపీవీ ప్రసాద్, మండల తహసీల్దార్ కె. ప్రసాద్‌రావు, మండల విద్యాశాఖ అధికారి1 పి. సింహాచలం, మండల విద్యాశాఖ అధికారి2 ఏ. కిషోర్‌కుమార్, పీఆర్టీయూ అధ్యక్షులు వి. తలుపులు, ఎల్. సురేష్‌కుమార్, ఏపీటీఎఫ్ అధ్యక్షులు రఘువరన్, భరత్‌కుమార్, వెంకటరమణ, భాస్కరరావు, జి. సత్యనారాయణ, బి. అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కు లు పంపిణి

## ఎమ్మెల్యే &రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి. పాశిం. సునీల్ కుమార్.

**నెల్లూరు, సెప్టెంబర్5, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నిరుపేదలవైద్య వసరం లకు ఈ ముఖ్య మంత్రి సహా య నిధి ఒక వరం అని ఎమ్మెల్యే రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి పాశిం. సునీల్ కుమార్ స్పష్టంచేశారు. ఆయన శనివారం గూడూరు టీడీపీ క్యాంపు కార్యాలయం లోముఖ్యమంత్రి సహాయానిధి ( సీఎంఆర్ఎఫ్ ) 28 వ విడత 54 చెక్కులను లబ్ధిదారులకు క్యాంప్ కార్యాలయం నందు పంపిణీ చేసి ఈ సందర్బంగా మాట్లాడుతు గూడూరునియోజకవర్గంలో రెండేళ్లలో 1110



మందికి 7 కోట్ల 61 లక్షల 82 వేల రూపాయలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వందని అంతే కాకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ప్రదాతమా నాయకుడుఈ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు అని డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 32 లక్షల 62 వేల రూపాయుల- 54 చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే ని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే ఈరోజు జరిగిన ప్రజా దర్బార్ గ్రీవెన్స్ డే క్యాంప్ కార్యాలయం నందు వివిధసమస్య లతో ప్రజల నుంచి వచ్చి న అర్జీలు స్వీకరించి సంబందిత అధికారులకు తెలియపరిచి త్వరగా పరిష్కారించి చర్యలు తీసుకో వాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు. మండలటీడీపీ నాయకులు. లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

## కేపీ పాలెం సౌత్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**మొగల్తూరు, సెప్టెంబర్ 5 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు మండలం కేపీ పాలెం సౌత్ శివారులో శనివారం పేకాట స్థావరంపై పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు మొగల్తూరు మహిళఎస్ఐ సీహెచ్. జయలక్ష్మి తెలిపారు. వారి వద్ద నుంచి రూ.1,540 నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.



ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. మండల పరిధిలో పేకాట, అసాంఘిక కార్యకలాపాలకుపాల్పడితేకఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## శ్లోక స్కూల్లో ఘనంగా టీచర్స్ డే వేడుకలు



- ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు
- టీచర్లను సన్మానించిన యాజమాన్యం

**కుక్కునూరు: ది 5 సెప్టెంబర్ 2026,**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ**

మండల కేంద్రంలోని శ్లోక స్కూల్లో టీచర్స్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో పాఠాలు బోధిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉపాధ్యాయుల బాధ్యతలు, వారి ప్రాధాన్యతను విద్యార్థులు ప్రత్యక్షంగా అనుభవించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
టీచర్స్ డే సందర్భంగా ఉపాధ్యాయులకు ఉత్సాహాన్ని కలిగించేలా పలు ఆటపాటల పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. పోటీల్లో విజయం సాధించిన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులందరినీ స్కూల్ కరస్పాండెంట్స్ మాదినేని శ్రీనివాస్, సుజాత, మనోజ్, రమ్య ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ, విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని టీచర్స్ డే వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

## తెలుగుదేశం పార్టీలోకి ఎ.ఎస్. బాలసుబ్రమణ్యం

**జనసముద్రం, సెప్టెంబర్ 5**

లక్కిరెడ్డిపల్లికి చెందిన శ్రీ ఎ.ఎస్. బాలసుబ్రమణ్యం గారు (శ్రీ నలంద విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్) శుక్రవారం రాయచోటిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.



ఈ సందర్భంగా డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి బాలసుబ్రమణ్యం ని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.
బాలసుబ్రమణ్యంమాట్లాడుతూ మంత్రి మండిపల్లి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి చేరానని ఇకపై తెలుగుదేశం పార్టీతో కలిసి రాయచోటి నియోజకవర్గం మరియు లక్కిరెడ్డిపల్లి ప్రాంత అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు
ఈ కార్యక్రమంలో లక్కిడి పల్లె తెలుగుదేశం అధ్యక్షుడు యనమల మదన్మోహన్ లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎం డి సీపీ నాయక్ మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి, బిజెపి వెంకటరామరాజు,నారే వీరభద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు

## అక్రమ మద్యం రవాణాను చేదించిన ఎక్సైంజ్ పోలీసులు



**ఎలమంచిలి సెప్టెంబర్ 5 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఏలూరు, అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు మరియు పశ్చిమగోదావరి జిల్లా ప్రొఫెషన్ మరియు ఎక్సైజ్ సూపరిండెంట్ భీమవరం వారి ఆదేశాల మేరకు. ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నరసాపురం పరిధిలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ నేరాల గురించి దాడులు నిర్వహించగా ఎలమంచిలి మండలం చించినాడ గ్రామ పరిధిలో సుంకం చెల్లించని ఎన్ డి పి ఎల్ మద్యం సీసాల ను తరలిస్తుండగా జొన్నాడ సాయి వెంకటలక్ష్మి భర్త దుర్గాప్రసాద్ నివాసం మంచిలి గ్రామం అత్తిలి మండలం అను మహిళలను తన సొంత స్కూటీ తో అరెస్టు. మద్యం సీసాలు 180 పరిమాణం గల 150 మద్యం సీసాలను స్వాధీన పరుచుకోవడం జరిగినది ఈ దాడులలో ఈ మద్యం సీసాలకు ప్రమేయం ఉన్న మరొక వ్యక్తి కర్రీ హేమ మహేశ్వర్ రెడ్డి అలియాస్ వేణు మంచిలి ని గుర్తి చినాము, సదరు వ్యక్తిని అరెస్టు చేయవలసి ఉన్నది. ఈ దాడులలో ఏలూరు ఎన్ఫోర్స్మెంట్ ఏ ఈ ఎస్ అజయ్ కుమార్ సింగ్ మరియు భీమవరం ఏ ఈ ఎస్ మద్దాల శ్రీనివాస్ నరసాపురం ఎక్సైజ్ సీఐ ఎస్ రాంబాబు, భీమవరం స్క్వాడ్ సిఐ కళ్యాణ్ సిబ్బంది మరియు సంచినాడ రెవిన్యూ సిబ్బంది ఈ దాడుల్లో సహకరించారు.

## గురువులకు గౌరవం తెచ్చింది చంద్రబాబు, లోకేష్‌లే
## గురుపూజోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**జనసముద్రం న్యూస్ అనంతపురం అర్బన్ సెప్టెంబర్ 5:**

ఉపాధ్యాయులకు అసలైన గౌరవం తీసుకువచ్చింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లేనని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.తెలుగు నేల గర్వించదగ్గ విద్యావేత్త, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు. ఎంత గొప్ప స్థాయిలో ఉన్నా ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయుడికి విద్యార్థేనని, తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎప్పటికీ మరువలేనని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆర్ట్స్ కళాశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేయడం ఈ కళాశాలకు గర్వకారణమన్నారు.







విద్యార్థులను గ్లోబల్ సిటిజన్స్‌గా తీర్చిదిద్దడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని, ఈ దిశగా ఉపాధ్యాయులు మరింత చొరవ చూపాలని కోరారు. విద్యాశాఖలో అనేక సంచలనాత్మక మార్పులు తీసుకొస్తున్నారని చెప్పారు. 2027 నాటికి 100 శాతం సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.
కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, కలెక్టర్ ఘనంగా సన్మానించారు.

## ప్రజా చేరువ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి, మంత్రి జనార్దన్ రెడ్డి, మంత్రి గొట్టిపాటి

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5**

రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి లిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో , ప్రజా చేరువ కార్యక్రమం నిర్వహించారు అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి లిబీసీ జనార్దన్ రెడ్డి లి విద్యుత్ శాఖ మంత్రి లిగొట్టిపాటి రవికుమార్ లి ఆధ్వర్యంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, విద్యుత్, రహదారులు, తాగునీరు తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న మంత్రులు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలాఅధికారులుసమన్వయంతోపనిచేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను గుర్తించి, వాటికి సత్వర పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
"అభివృద్ధిఆగకూడదు.ప్రజా సంక్షేమం ఆగకూడదు.. రాయచోటి ప్రగతి పరుగులు తీయాలి" అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రులు స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు





అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేసి, రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.
అలాగే రానున్న మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఎలా ముందుకు సాగాలి, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డు స్థాయిలో కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.
ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తూ అభివృద్ధిని ఒక వైపు.. సంక్షేమాన్ని మరో వైపు.. ప్రజా సేవను ప్రధాన అజెండాగా చేసుకుని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రులు పేర్కొన్నారు. రాయచోటి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అధికార యంత్రాంగం,ప్రజాప్రతినిధులు,కూటమి నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
రాయచోటి అభివృద్ధే లక్ష్యం.. ప్రజల సంక్షేమమే ధ్యేయం.. కూటమి ఐక్యతే బలం అనే సంకల్పంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రుల ఆధ్వర్యంలో కీలక నిర్ణయాలు, కార్యాచరణపై చర్చ జరిగింది.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గురువుల సేవలు చిరస్మరణీయం

- **గురువే జ్ఞానానికి మార్గదర్శి .. గురువు చూపిన మార్గమే విద్యార్థి భవిష్యత్తుకు బాట**
- **ఎమ్మెల్యే అంజిబాబు, కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, కలెక్టర్ నాగరాణి**

**భీమవరం సెప్టెంబర్ 5 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

విద్యతో విజ్ఞానాన్ని విలువలతో వ్యక్తిత్వాన్ని అందించి దేశానికి సమాజానికి భావి పౌరులను తీర్చిదిద్దే మహత్తర బాధ్యత ఉపాధ్యాయులదే అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా విద్యాశాఖ శనివారం భీమవరం ఆనంద్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.
ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి సామాన్య బిడ్డ ఉన్నత విద్యను అభ్యసించేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్మించేది ఉపాధ్యాయులేనని, సమాజ నిర్మాణంలోఉపాధ్యాయులపాత్రఅమూల్యమైనదన్నారు. తాను సాధించిన ప్రతి విజయానికి తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల ఆశీస్సులు, మార్గదర్శకత్వం ఎంతో ముఖ్యమని, విద్య నేర్పిన గురువులను కన్న తల్లిదండ్రులను, సమాజాన్ని ఎన్నడు విస్మరించకూడదని హితవు పలికారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి లక్ష్య సాధన వైపు నడిపించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. విద్యార్థులు గురువులను గౌరవిస్తూ వారు చూపిన మార్గంలో క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు పాఠ్యపుస్తక పరిజ్ఞానంతో పాటు సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, సృజనాత్మకత, సమస్య పరిష్కార సామర్థ్యం వంటి నైపుణ్యాలు అవసరమని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభకు అనుగుణంగా వారిని ప్రోత్సహించాలని కోరారు.
కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణ స్థాపనలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ప్రస్తుత ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఆధునిక విద్యతో పాటు విలువలతో కూడిన విద్య అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి జీవితాన్ని









మాత్రమే కాదు ఒక కుటుంబాన్ని, సమాజాన్ని, చివరకు దేశ భవిష్యత్తును మార్చగలరు అని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తక పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.
గురువులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని, గురువుల పట్ల గౌరవభావాన్ని విద్యార్థులుఎల్లప్పుడూకొనసాగించాలని సూచించారు.
జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారు.
విద్యార్థుల విజయమే ఉపాధ్యాయుల నిజమైన విజయం అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యత, దేశభక్తి, సామాజికస్పృహవంటిలక్షణాలను పెంపొందించాలని పేర్కొన్నారు. ఒక విద్యార్థి భవిష్యత్తుకు తల్లిదండ్రులు పునాది వేస్తే, ఆ విద్యార్థి ప్రతిభను వెలికితీసి ఉన్నత శిఖరాలకు చేర్చేది ఉపాధ్యాయులేనని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు ఎప్పటికీ ప్రత్యేక గౌరవం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ కమిషన్ పీతల సుజాత మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే సువర్ణ అవకాశం ఉపాధ్యాయులదే అని అన్నారు. విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టేది గురువులేనని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి కాన్వెంట్ చదువులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయడమైనదని అన్నారు. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గురువుల గొప్పతనం, విద్య ప్రాధాన్యత, భారతీయ సంస్కృతి, దేశభక్తి తదితర అంశాలను ప్రతిబింబించేలా విద్యార్థులు నృత్యాలు, పాటలు ప్రదర్శనలు నిర్వహించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 65 మంది ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. జిల్లా విద్యాశాఖాధికారి పివిఎన్ అనిల్ కుమార్, సమగ్ర శిక్ష అధికారి శ్యాంసుందర్, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలుతెలుగుమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తండోపతండాలుగా శ్రీ వేంకటేశ్వరుని దర్శించుకున్న భక్తులు..







**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.05.**

మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారిఆలయంలోస్వామివారినిదర్శించుకునేందుకు శనివారం దర్శించుకునేందుకు భక్తులు తండోపతండాలుగా బారులు తీరారు.
భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

# అన్నమయ్య జిల్లాను తక్షణమే కరువుజిల్లాగా ప్రకటించాలి

**-హంద్రీనీవా నీటితో చెరువులు, కుంటలు నింపాలి.**

**-మంత్రులు జనార్దన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, గొట్టిపాటి రవీంద్రలకు రైతుసంస్థలపై వినతి పత్రం.**

**-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి.**



రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5

అన్నమయ్య జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్నమయ్య జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవీంద్రలకు వినతిపత్రం సమర్పించారు.

**ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ..**

వాతావరణ మార్పుల కారణంగా వర్షాలు సకాలంలో కురవకపోవడంతో జిల్లాలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందన్నారు. పంటలు సాగు చేయలేక ఒకవైపు రైతులు ఇబ్బందులు పడుతుండగా, ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన రైతులు పంటలు దెబ్బతినడంతో తీవ్ర ఆర్థిక నష్టాలకు గురయ్యారని తెలిపారు. ప్రస్తుతం ఏర్పడిన గడ్డు పరిస్థితులను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కరువు పరిస్థితుల్లో పశువులకు పశుగ్రాసం కొరత ఏర్పడకుండా జిల్లాలోని అన్ని మండలాల్లో పశుగ్రాస కేంద్రాలను ఏర్పాటుచేసి ఉచితంగా పశుగ్రాసం అందించాలని కోరారు.

హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని సమర్థవంతంగా తరలించి జిల్లాలోని చెరువులు, కుంటలు, సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను నింపాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా సాగు, తాగునీటి అవసరాలకు నీటి లభ్యత కల్పించాలని కోరారు.

కరువు కారణంగా నష్టపోయిన రైతులపైవున్న బ్యాంకు రుణాలను మాఫీ చేసి, వారికి తక్షణమే కొత్త పంట రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే టమోటా, మామిడి తదితర ఉద్యాన పంటలకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని, చేతికందిన ఉద్యాన పంటల ఫలాలను నిల్వ ఉంచుకోవడానికి ప్రభుత్వ ఆధ్వర్యంలో జిల్లాలో కోల్డ్ స్టోరేజ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు.రైతులు తమ పంటలను నిల్వ చేసుకునేందుకు అవసరమైన సదుపాయాలతో పాటు మార్కెటింగ్ వసతులు కల్పించి, తక్కువ ధరలకు పంటలను అమ్ముకోవాల్సిన పరిస్థితిని నివారించాలని సూచించారు. కరువు ప్రభావిత రైతులకు పంట నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సిడి తదితర ప్రభుత్వ సహాయాన్ని తక్షణమే అందించాలని కోరారు.రైతులకు సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు తదితర వ్యవసాయ అవసరాలను సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని రంగారెడ్డి వారిని కోరారు. అన్నమయ్య జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించి తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఎలాంటి జాప్యం చేయకుండా తమ డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు.

ఈ సమావేశంలో రైతులు అన్నయ్య రవి సుబ్బయ్య మల్లయ్యతదితరులు పాల్గొనడం జరిగింది.

# అడుగడుగునా నీరాజనాలు..

# ప్రజల మధ్యే గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాదయాత్ర

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 5 ద్వారకాతిరుమల





"అడుగడుగునా నీరాజనాలు" అందుకుంటూ గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చేపట్టిన 'ప్రజల చెంతకు పాలనను తీసుకెళ్లే లక్ష్యంతో చేపట్టిన 'గ్రామ స్వరాజ్య సంకల్ప పాదయాత్ర' శనివారం నల్లజర్ల నుండి అత్యంత వైభవంగా ప్రారంభమైంది. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు నేతృత్వంలో సాగిన ఈ మహా పాదయాత్రకు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వేలాది సంఖ్యలో స్థానిక ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి అపూర్వ స్పందనను అందించారు.పాదయాత్ర సాగిన ప్రతి గ్రామంలోనూ ప్రజలు, అభిమానులు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు గజమాలలతో ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా నీరాజనాలు పడుతూ ప్రజలు తమ ఆప్యాయతను చాటుకున్నారు.

ఈ సందర్భంగా మార్గమధ్యలో ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో వివరించారు. ప్రజల ఇబ్బందులు, స్థానిక సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి భరోసానిచ్చారు.యాత్రలో భాగంగా తిమ్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. అనంతర యాత్ర ద్వారకాతిరుమల అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి చేరుకున్నారు . అక్కడ ఆలయ అధికారులు ఎమ్మెల్యేకు వేదమంత్రాల నడుమ పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ప్రత్యేక ప్రదక్షిణలు నిర్వహించిన అనంతరం ఆయన శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు సమర్పించారు.ప్రజలతో మమేకవుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సాగిన ఈ పాదయాత్రలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఒక్కరోజే సుమారు 28 కిలోమీటర్ల మేర సుదీర్ఘంగా నడిచి ఉత్సాహాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఈటల శపథం.. పేదల భూముల కోసం పోరాటం ఆగదని హెచ్చరిక

**- ఇందిరాపార్క్ వద్ద బీజేపీ దీక్షలో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్**

**- పేదల ఇళ్లు, భూముల విషయంలో అన్యాయాన్ని అడ్డుకుంటామని స్పష్టం**

**- 22ఏ బాధితులకు పూర్తి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్**








హైదరాబాద్ జనసముద్రం న్యూస్ :

ప్రజల భూములు, ఇళ్ల విషయంలో అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు విశ్రమించబోమని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ శపథం చేశారు. 22ఏ బాధితులకు అండగా శనివారం ఇందిరాపార్క్ వద్ద బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు చేపట్టిన దీక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, 22ఏ నిషేధిత జాబితా కారణంగా ముఖ్యంగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బాధితులు స్వచ్ఛందంగా బస్సులు ఏర్పాటు చేసుకుని దీక్షకు తరలివచ్చారని పేర్కొన్నారు.

కుత్బుల్లాపూర్‌గిరినగర్‌లోపేదల ఇళ్లను కూల్చివేస్తున్నారని ఆరోపిస్తూ, పేదలపై జరుగుతున్న చర్యలను అడ్డుకునేందుకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలకు ప్రజల భూములను 22ఏలో చేర్చే అధికారం ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు.

**అధికారులకు ఈటల హెచ్చరిక**

ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి కేవలం "యస్ బాస్" అంటూ పనిచేస్తే భవిష్యత్తులో జవాబుదారీతనం తప్పదని ఈటల రాజేందర్ హెచ్చరించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి విధుల్లోకి వచ్చిన విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని సూచించారు.పేదల ఇళ్లు, భూముల విషయంలో అధికారులుఅన్యాయంగావ్యవహరిస్తేవారినివదిలిపెట్టబోమని పేర్కొన్నారు.

ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ ప్రజాప్రతినిధులను అడ్డుకుంటే పోలీసులపై కూడా చట్టపరమైన చర్యలకు వెళ్తామని హెచ్చరించారు.

**22ఏ జీవోపై ప్రశ్నల వర్షం**

22ఏ నిషేధిత జాబితా విషయంలో ప్రభుత్వం ద్వంద్వవైఖరిఅవలంబిస్తోందనిఈటల ఆరోపించారు. సీసీఎల్ఏ, కలెక్టర్లు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖల మధ్య జరిగిన అధికారిక లేఖల వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ, ఈ అంశంపై మంత్రులు ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హెచ్చరించారు.

కొన్ని దరఖాస్తులు మాత్రమే వచ్చాయని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఒక్క నర్సాపూర్ ప్రాంతంలోనే వేలాది మంది రైతుల భూములు ఈ జాబితాలో ఉండటం సమస్య తీవ్రతను తెలియజేస్తోందని అన్నారు. ఐదు,ఆరు తరాలుగా సాగు చేసుకుంటున్న భూముల హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**పేదల భూములు, ఇళ్ల కోసం పోరాటం**

గాజులరామారం,అస్మత్‌పేట,గిరినగర్,మహేంద్రహిల్స్, బహదూర్‌గూడ తదితర ప్రాంతాల్లో పేదలు, రైతులు, నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈటల ప్రస్తావించారు. దశాబ్దాలుగా నివసిస్తున్న పేదల ఇళ్లు, భూములపై చర్యలు తీసుకోవడం సరికాదని అన్నారు. గాజులరామారంలో దశాబ్దాలుగా నివసిస్తున్న వడ్డెర కుటుంబాలపై జరిగిన చర్యలను ప్రస్తావిస్తూ, వారి జీవనాధారాలను తొలగించడం అమానుషమని ఆరోపించారు.

**భూముల వ్యవహారాలపై ఆరోపణలు**

మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ, పారిశ్రామిక సంస్థలకు సంబంధించిన విలువైన భూముల వ్యవహారాలపై కూడా ఈటల రాజేందర్ ప్రశ్నలు లేవనెత్తారు. గత ప్రభుత్వం చేపట్టిన భూ వ్యవహారాలను ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు పునఃసమీక్షించడం లేదని ప్రశ్నించారు.

పుప్పాలగూడలో 134 ఎకరాల భూమికి సంబంధించిన మార్పులపై కూడా ఆయన ఆరోపణలు చేశారు. రాత్రికి రాత్రే భూభారతి రికార్డుల్లో మార్పులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, భూముల కొనుగోలు వ్యవహారాలపై కూడా విచారణ జరగాలని డిమాండ్ చేశారు.

కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తాం

22ఏ బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని ఈటల రాజేందర్ తెలిపారు. అవసరమైతే ఈడీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలకు కూడా ఫిర్యాదు చేసి బాధితుల సమస్యలపై పోరాడతామని అన్నారు.

బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్న ఆయన, పేదల భూములు, ఇళ్లు, హక్కులను కాపాడేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తమ పోరాటం మరింత ఉధృతం చేస్తామని ఈటల రాజేందర్ ప్రకటించారు.

# శ్రీమత్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

మొగల్తూరు సెప్టెంబర్ 5 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్



పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామం కనకదుర్గమ్మ బీచ్లో వేంచేసి ఉన్న శ్రీ మత్య నారాయణ స్వామి వారి ఆలయం నందు శనివారం ఉదయం నాగిడి రంగారావు నాగిడి నారాయణమ్మ, నాగిడి సుబ్బారాయుడు (పెద్ద కుమారుడు) నాగిడి యమున నాగిడి శేషగిరి (చిన్న కుమారుడు), నాగిడి నాగదుర్గ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారి ఆర్థిక సహకారంతో ఆలయాలలో భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు.

ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు. గ్రామం నలుమూలల నుండి సుమారుగా 800 మంది భక్తులు పాల్గొని శ్రీమత్యనారాయణ స్వామి వారి ప్రసాదమును స్వీకరించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# భక్తుల భద్రతే మా బాధ్యత- జిల్లా ఎస్పీ పి జగదీష్ ఐపిఎస్

**- శ్రావణ ముగింపు శనివారం.. ఆలయాల వద్ద పటిష్ట బందోబస్తు**

**- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసుల ప్రత్యేక చర్యలు**

జనసముద్రం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 5 :

పవిత్ర శ్రావణ మాసం ముగింపు శనివారం సందర్భంగా జిల్లాలోని పలు ప్రముఖ దేవాలయాల వద్ద జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టారు.

గుంతకల్లుమండలంకసాపురం, డి.హీరేహాళ్ మండలంమురడి, ఉరవకొండ మండలం పెన్నహోబిళం తదితర పుణ్యక్షేత్రాల వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు, పార్కింగ్ ఏర్పాట్లను పోలీసులు పర్యవేక్షించారు.

ఆలయ ప్రాంగణాల్లో పోలీస్ కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసి శాంతిభద్రతలను పర్యవేక్షించడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సిబ్బందిని అప్రమత్తం చేశారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించారు.

భక్తులందరూ పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో దైవదర్శనం చేసుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. "భక్తుల భద్రతే మా బాధ్యత.. ప్రశాంతమైన దైవదర్శనమే మా లక్ష్యం" అని పోలీసులు పేర్కొన్నారు

# 528మంది రోగులకు ఉచిత వైద్యం.





జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.05.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు, ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు వైద్య శిబిరంలో శనివారం ఉచిత వైద్య పరీక్షలు చేశారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 528మందికి రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఆరోగ్య సమస్యలున్న రోగులకు డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు, నేత్ర సమస్యలకు గుడ్లవల్లేరు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్లు హనుమకొండ భవాని బందం, దంత సమస్యలకు ఏలూరు సెయింట్ జోసఫ్ డెంటల్ వైద్యులు, గుండె సంబంధ వ్యాధులకు విజయవాడ పీవీఆర్ మల్టీ స్పెషాల్టీ హాస్పటల్ వైద్యులు తమ వైద్య సేవలను రోగులకు అందించారు. అనంతరం ఉచిత మందులను డాక్టర్ వెంకట్రావు పంపిణీ చేశారు. ఆదివారం వచ్చే రోగులకు విజయవాడ కామినేని హాస్పటల్, హైదరాబాదు మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ హరిహర్ వైద్య పరీక్షలు చేయనున్నట్లు డాక్టర్ వెంకట్రావు తెలిపారు.

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం మంత్రి నిమ్మల రామానాయుడు



నరసాపురం సెప్టెంబర్ 05 జనసముద్రం ప్రతినిది ధనుంజయ్

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శనివారం నరసాపురంలో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకే ఉందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణను అందించడంలో గురువుల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. విద్యార్థులు గురువుల సూచనలు, మాటలను శ్రద్ధగా ఆలకించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సూర్య విద్యాసంస్థల కరస్పాండెంట్లు, సెక్రటరీ బ్రహ్మాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోట్లాది రూపాయలతో చెన్నూర్ నియోజకవర్గం అభివృద్ధి, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5,2026:



చెన్నూర్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నట్టు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు, శనివారం రోజున చెన్నూర్ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలు, నాలుగు మండలాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు, చెన్నూరు పట్టణంలో చేపట్టిన రోడ్ల వెడల్పు పనులను తొందర్లోనే పూర్తి చేయనున్నట్టు, చెన్నూరు ఆర్టీసీ బస్ డిపోను కూడా త్వరలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్టు, ప్రతిపక్ష నాయకులు అభివృద్ధిని చూడలేక అసత్య ఆరోపణలు చేస్తున్నట్టు ప్రజా సంక్షేమానికి నిరంతరం పాటుపడడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ ప్రసాద్ తివారి, మున్సిపల్ చైర్మన్ పెద్దింటి పద్మ-శ్రీనివాస్, వైస్ చైర్మన్ వినయ్ కుమార్, పాల్గొన్నారు.

# భార్యపై అనుమానం, వేధింపులు,చివరకు హత్య,నిందితుడిని అరెస్ట్ చేసిన నెన్నెల పోలీసులు,



జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5, 2026:

నెన్నెల పోలీస్ స్టేషన్ పరిధిలోని నెన్నెల గ్రామంలో 02-09-2026న జరిగిన మహిళ హత్య కేసులో నిందితుడు తోట మల్లేష్‌ను నెన్నెల పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ కేసు వివరాలను బెల్లంపల్లి రూరల్ ఇన్‌స్పెక్టర్ సి. హెచ్. హనూక్ వెల్లడించారు.

మృతురాలు తోట సబిత (38) నిందితుడి భార్య. గత కొంతకాలంగా భార్యపై అనుమానంతో నిందితుడు ఆమెను తరచూ వేధిస్తూ, గొడవపడేవాడని, గతంలో కూడా ఆమెను హత్య చేసేందుకు ప్రయత్నించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.

02-09-2026న మధ్యాహ్నం భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో నిందితుడు తన భార్య గొంతు నులిమి,అనంతరం ఇంట్లో లభించిన పదునైన వస్తువుతో ఆమె గొంతుపై దాడి చేసి హత్య చేసినట్లు సీఐ తెలిపారు. అనంతరం రక్తపు మరకలు ఉన్న దుస్తులను ఇంట్లోనే వదిలి,దుస్తులు మార్చుకుని అక్కడి నుంచి పరారైనట్లు తెలిపారు.నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. 04-09-2026 సాయంత్రం నమ్మదగిన సమాచారం మేరకు తాళ్లగురజాల వై-జంక్షన్ వద్ద నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్‌కు తరలించింది. నిందితుడిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు సిబ్బందిని ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ సి. హెచ్. హనూక్ అభినందించి ప్రశంసించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram